తీన్మార్
తెలుగు దినపత్రిక

## గాలి బుడగ వ్యవస్థ

అమెరికాలో ప్రాంతీయ బ్యాంకులు వరుసగా దివాళా తీస్తున్న వైనం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కలవర పాటుకు గురిచేస్తోంది. ఉక్రెయిన్ వంటి దేశాలను బలవంతంగా యుద్ధంలోకి నెట్టేసి ఆయుధాల విక్రయాల ద్వారా తన పబ్బం గడుపుకోవాలని చూస్తున్న అమెరికా ఎంతసేపూ యుద్ధానికి రంకెలేయడం తప్ప...ప్రజల కొనుగోలు శక్తిని పెంచే ఉపాధి సృష్టి, నూతన అవకాశాల అన్వేషణ వంటి సంస్థాగత చర్యలకు ఉపక్రమించక పోవడం ప్రస్తుత సంక్షోభానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. అమెరికా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతోందంటూ ఆర్థిక వేత్తలు లబోదిబోమంటున్నారు. ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమి పావెల్ మాత్రం అబ్బే అదేం లేదు..ప్రాంతీయ బ్యాంకుల్లో పరిస్థితి అంతా నియంత్రణలోనే ఉందంటున్నారు. కానీ పావెల్ ఈ మాటలు అన్న మరుసటి రోజే పసిఫిక్ వెస్ట్రన్ బ్యాంకు దివాళా తీస్తున్న బ్యాంకుల సరసన చేరిపోయింది. గాలి బుడగల్లా వ్యవస్థలు కుప్పకూలుతూనే వుంటాయి. సంక్షోభ నివారణకు చేదు గుళికలంటూ శ్రమ దోపిడిని తీవ్రతరం చేయడం, ప్రజల మూలగలను సైతం జుర్రుకునేలా భారాలు మోపడం మళ్లీ అంతా బాగుందంటూ గప్పాలు పోవడం రివాజు. ప్రస్తుత సంక్షోభం కూడా అలాంటిదే. 2008లో అమెరికా సబ్‌ప్రైమ్ రుణాలు ఊబిలో చిక్కుకుపోయి ప్రపంచాన్ని మాంద్యంలోకి నెట్టిన వైనాన్ని చూశాం. ఆ సంక్షోభ పరిస్థితులు అంతకంతకూ విస్తరిస్తున్నాయే తప్ప తగ్గుముఖం పట్టింది లేదు. మహాశయుడు కార్ల్‌మార్క్స్ సంక్షోభం 'పెట్టుబడి' విత్తులోనే దాగుందని ఆనాడే ఉద్ఘాటించాడు. సంక్షోభాలకు తెర పడాలంటే శ్రమ దోపిడి వ్యవస్థకు సమాధి కట్టి కార్మిక నేతృత్వ సమతా సమాజానికి పురుడు పోయాలని ప్రపంచ కార్మిక లోకానికి లక్ష్యాన్ని నిర్దేశించారు.అమెరికా బ్యాంకింగ్ వ్యవస్థలో పొడచూపిన తాజా సంక్షోభం ఇప్పటికే కోవిడ్ మహమ్మారి కారణంగా చితికిపోయిన దేశాల ఆర్థిక వ్యవస్థల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డ చందంగా తయారైంది. ఇప్పటికే సిల్వర్‌గేట్ బ్యాంకు, సిగేచర్ బ్యాంకు, సిలికాన్ వేలీ బ్యాంకు, ఫస్ట్ హారిజోన్, టిడి బ్యాంక్, వెస్ట్రన్ అలయన్స్, కెబిడబ్ల్యు నాజ్‌డాక్ వంటి చిన్న, పెద్దా అనే తేడా లేకుండా బ్యాంకులు ఒక్కటొక్కటిగా దివాళా తీస్తున్నాయి. తాజాగా ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకును అమ్మేయడం అమెరికా బ్యాంకింగ్ వ్యవస్థ కుప్పకూలిపోతోందన్న ఆందోళనలకు మరింత బలం చేకూర్చుతోంది. ఇదంతా ఒక్క అమెరికానే కాదు...బ్రిటన్, ఫ్రాన్స్ వంటి పెట్టుబడిదారీ దేశాలన్నింటినా ఇదే పరిస్థితి. అభివృద్ధి చెందిన పెట్టుబడి దేశాలకు వంత పాడుతున్న వర్థమాన దేశాల్లో ఆర్థిక పరిస్థితులూ దిగజారుతున్నాయన్నది కాదనలేని సత్యం. శ్రీలంక, పాకిస్తాన్ ఎంతటి రుణ సంక్షోభాల్లో చిక్కుకుపోయాయో చూశాం. భారత్‌లో సుదీర్ఘకాలంగా నడుస్తున్నవాటిలో ఒకటైన వాడియా గ్రూప్‌నకు చెందిన చౌక ధరల విమానయాన సంస్థ గో ఫస్ట్ ఎయిర్‌వేస్ దివాళా తీసింది. ఇది ఇక్కడితో ఆగేపోయేలా లేదు.అమెరికాకు కానీ, పెట్టుబడిదారీ దేశాలకు గానీ సంక్షోభాలు కొత్త కాదు. అవి నిత్యం కొనసాగుతూనే వుంటాయి. గాలి బుడగల్లా వ్యవస్థలు కుప్పకూలుతూనే వుంటాయి. సంక్షోభ నివారణకు చేదు గుళికలంటూ శ్రమ దోపిడిని తీవ్రతరం చేయడం, ప్రజల మూలగలను సైతం జుర్రుకునేలా భారాలు మోపడం మళ్లీ అంతా బాగుందంటూ గప్పాలు పోవడం రివాజు. ప్రస్తుత సంక్షోభం కూడా అలాంటిదే. 2008లో అమెరికా సబ్‌ప్రైమ్ రుణాలు ఊబిలో చిక్కుకుపోయి ప్రపంచాన్ని మాంద్యంలోకి నెట్టిన వైనాన్ని చూశాం. ఆ సంక్షోభ పరిస్థితులు అంతకంతకూ విస్తరిస్తున్నాయే తప్ప తగ్గుముఖం పట్టింది లేదు. మహాశయుడు కార్ల్‌మార్క్స్ సంక్షోభం 'పెట్టుబడి' విత్తులోనే దాగుందని ఆనాడే ఉద్ఘాటించాడు. సంక్షోభాలకు తెర పడాలంటే శ్రమ దోపిడి వ్యవస్థకు సమాధి కట్టి కార్మిక నేతృత్వ సమతా సమాజానికి పురుడు పోయాలని ప్రపంచ కార్మిక లోకానికి లక్ష్యాన్ని నిర్దేశించారు.అమెరికా బ్యాంకింగ్ వ్యవస్థలో పొడచూపిన తాజా సంక్షోభం ఇప్పటికే కోవిడ్ మహమ్మారి కారణంగా చితికిపోయిన దేశాల ఆర్థిక వ్యవస్థల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డ చందంగా తయా రైంది. సంపద కేంద్రీకరణ, శ్రమదోపిడి, వనరుల దోపిడి వంటి వాటితో ప్రజలను పీల్చిపిప్పి చేస్తుండటంతో భారత్‌లో నూ దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. అమెరికా బ్యాంకింగ్ వ్యవస్థ సంక్షోభ పరిస్థితుల్లో దేశ బ్యాంకింగ్ వ్యవస్థపై దాని ప్రభావంపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల సమీక్ష నిర్వహించారు. రుణాల రేట్ల విషయంలో మధ్యవర్తిత్వాన్ని తగ్గించడంపై దృష్టి పెట్టాలని, ప్రజల నుంచి డిపాజిట్లను రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల(క్రిప్టో వంటి కొత్తగా ఉనికిలోకి వచ్చిన ఆర్థిక వ్యవస్థలను విశ్వసించే అమెరికా బ్యాకింగ్ వ్యవస్థ కుప్పకూలుతోంది)కు రుణ పరపతి పెంచాలని ఆర్థిక మంత్రి నిర్దేశించారు. కానీ ఇవన్నీ సంక్షోభాన్ని మరింత జటిలం చేస్తాయే తప్ప పరిష్కారం చూపవు. ఒక జిల్లా-ఒక ఉత్పత్తి, ఇ-నామ్, డ్రోన్ల తయారీ వంటి ప్రచార ఆర్భాటపు ప్రకటనలకే పరిమితమవుతున్న మోడీ సర్కార్ దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన వ్యవసాయ రంగం వెన్ను విరుస్తోంది. గ్రామీణాభివృద్ధికి, ఉపాధి హామీ చట్టానికి నిధులు తెగ్గోయడంతో పాటు, ఆంక్షలతో వాటి ఉసురుతీస్తోంది. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పోటాపోటీగా ఎగబాకుతున్నాయి. సంక్షోభాల నుంచి భారత్‌కు ఊరట దక్కాలంటే.. సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న ప్రజల మధ్య మత విద్వేషాలు, వైషమ్యాలు రాజేయడం ద్వారా వారి దృష్టిని పక్కదారి పట్టిస్తున్న బిజెపిని ఇంటికి సాగనంపాల్సిందే.

# పాలేరు కాంగ్రెస్ లో కల్లోలం

**- బయటపడ్డ వర్గ విభేదాలు**
**- పార్టీలో ఉంటూ ఒకరిపై ఒకరు ఆరోపణలు**
**- తుమ్మల రాకను వ్యతిరేకించింది నిజమేనా..?**
**- భవిష్యత్ పై రాయలకు బెంగ..?**





పాలేరు, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): పాలేరు కాంగ్రెస్ లో కల్లోలం మొదలైంది. ఇన్నాళ్లు ఎవరికి వారే నియోజకవర్గంలో కార్యక్రమాలు చేస్తూ వచ్చారు. కానీ ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు భగ్గుమంటున్నాయి. కాంగ్రెస్ పార్టీ నుండి పాలేరు సీటును ఆశించిన రాయల నాగేశ్వరరావు తుమ్మలపై హాట్ కామెంట్ చేస్తున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తుంది. ఆ వీడియో లోని సారాంశం ఏంటంటే కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పుట్టిన టీడీపీ పార్టీలో 30 సంవత్సరాలు ఉండి, మంత్రిగా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉండకూడదు అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీని భూస్థాపితం చేయాలని చూసిన వ్యక్తికి, సొంత అనుచరుడు హత్యకు గురైన న్యాయం చేయలేకపోయాడు. ఇక కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చి ఉద్ధరించేది ఏముంది, కాంగ్రెస్ పార్టీ ఆయనకు సీటు ఇచ్చిన ఓటమి తప్పదు " కొనసాగే వీడియో వెలుగులోకి వచ్చింది. దీంతో ఆ వీడియో ను అధికార పార్టీ కి చెందిన వ్యక్తులు, రాయల అంటే గిట్టని సొంత పార్టీ వాళ్ళు వైరల్ చేయడంతో హాట్ టాపిక్ గా మారింది. అయితే రాయల చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ తిరుమలాయపాలెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్ మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రాయల పై మండిపడ్డారు. పార్టీలో ఉంటూ పార్టీపై ఆరోపణలు చేయడం సమంజసం కాదని, సోనియా గాంధీ సమక్షంలో ఖమ్మం జిల్లా నుండి బలమైన నాయకులు పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకొచ్చేలా కార్యక్రమాలు చేపడుతున్నారు. పార్టీకి ఇబ్బంది కలిగేలా మాట్లాడడం మంచిది కాదని పనిలో పనిగా రాయల పై వ్యక్తిగత ఆరోపణలు చేశాడు. ఇప్పుడు ఇదే నియోజకవర్గం మొత్తం చర్చంశానియం అయింది. అయితే వైరల్ అవుతున్న వీడియోను ప్రత్యర్థి వర్గాలకు ఆయుధంగా తుమ్మల ను టార్గెట్ చేస్తున్నాయి. ఇన్నాళ్లు అధికార పార్టీలో ఉన్న విభేదాలు కందాళ ఉపేందర్ రెడ్డి కి సీటు కన్ఫర్మ్ కావడంతో సర్దుమనిగాయి, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో మొదలై య్యాయి అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ పాలేరు సీటును కేటాయించిన తరువాత సీటు రాని అసంతృప్తి నేతలు ముమ్ముందు ఇంకెన్ని వివాదాలకు దారితీస్తారో.

**తుమ్మలకు మద్దతు ఎవరు .?**

బీఆర్ఎస్ నుండి పాలేరు సీటును ఆశించిన సీటు దక్కక పోవడంతో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యాడు. అయితే తుమ్మల రాకను కాంగ్రెస్ పార్టీలో విభేదించే వారు ఎవరు .? అనుకూలంగా ఉన్నది ఎవరు అనేది తెలియాల్సివుది. అయితే తుమ్మల రాకను కాంగ్రెస్ పార్టీలోని మెజారిటీ వర్గం స్వాగతిస్తున్నారు అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. తుమ్మల ను వ్యతిరేకించే వారిలో ప్రధానంగా పాలేరు నుండి అభ్యర్థిత్వం కోసం పోటీ పడే వారి అనుచరులు ఉన్నారు అనేది సత్యం ఒకవేళ కాంగ్రెస్ అధిష్టానం తుమ్మలకు పాలేరు సీటును కన్ఫర్మ్ చేస్తే సీటును ఆశించి భంగపడిన నేతలను ఎలా బుజ్జగిస్తారు అనేది అసలు సమస్య మరోపక్క ఎమ్మెల్యే కందాళ ను డీ కొట్టాలి అంటే బలమైన నాయకుడు తుమ్మలనే సరైన వ్యక్తి అనుకుంటున్నారు.

**రాయల భవిష్యత్ పై బెంగా..**

గత కొన్నేళ్లుగా పాలేరు ను అంటి పెట్టుకొని, వివిధ పార్టీ కార్యక్రమాలు చేస్తూ వస్తున్న రాయల మొన్నటి వరకు పాలేరు సీటును ఆశిస్తున్న వారిలో ముందు వరుసలో ఉన్నారు. కానీ తుమ్మల నాగేశ్వరరావు రాకతో రాయల వెనక పడ్డారు అనేది చర్చ.
నిజంగానే రాయల కూడా భవిష్యత్ పై బెంగ తోనే అలాంటి వ్యాఖ్యలు చేసి ఉంటారు అంటున్నారు. ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు చేరువైయ్యారు.బట్టి ఆశీస్సులతో సీటునాదే అనే ధీమాతో ఉన్న రాయల ఒక్కసారిగా డీలాపడ్డారు . అయితే రాయల నాగేశ్వరరావు పై మరో రూమర్ కూడా వినిపిస్తోంది. పార్టీ మారుతున్నారని ,లేదు ఖమ్మం పార్లమెంట్ సీటు ఆయనకే కన్ఫర్మ్ అంటున్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీలో పాలేరు రాజకీయాలు ఎలా ఉంటాయో చూడాలి.

# రాయలతో అధిష్టానం చర్చలు..?

**- భవిష్యత్ పై బరోసా దక్కేనా**
**- పార్టీకి విధేయుడునే అంటుంటారు..?**
**- పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు ఎప్పుడు దూరమే రాయల**



పాలేరు, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): పార్టీ బలోపేతం కోసమే గత 2 ఏండ్లు పైగా నియోజకవర్గంలో విస్తృత కార్యక్రమాలు చేపడుతూ ఏఐసీసీ, పిసిసి ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. విజయవంతం చేశారు. అలాంటి రాయల పై గత రెండు రోజులుగా ఆయన అంటే గిట్టని వారు సోషల్ మీడియాలో వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ ఆయన వ్యక్తిత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. అలా ప్రచారం చేసే వారికి ప్రజల్లో ఉన్న ఆదరణ కంటే రాయలకు ఉన్న ఆదరణ తట్టుకోలేకనే ఇలాంటి చర్యలకు ఉపక్రమించారనీ ఆయన అనుచరులు కొట్టిపారేస్తున్నారు. ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసిన తరువాత కాంగ్రెస్ పార్టీలోని కొనసాగుతున్నారు. ఆయన ఇప్పటి వరకు ప్రజారాజ్యం పార్టీ తరువాత కాంగ్రెస్ పార్టీ జెండా తప్పా మరొకటి పట్టుకున్నది లేదని అభిమానులు చెపుతున్నారు. ఇవ్వన్నీ పక్కన పెడితే, తుమ్మల నాగేశ్వరరావు మీదా రాయల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలకు సంబందించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తుంది. అయితే ఆ వ్యాఖ్యలు కూడా యదాలాపనంగా కొంత మంది అనుచరులతో మధ్య చేసిన వ్యాఖ్యలు మాత్రమే అని తెలుస్తుంది. ఆ వ్యాఖ్యలపై కావాలనే ఒక వర్గం విషం చిమ్ముతుందని ఆయన అనుచరులు కొట్టిపారేస్తున్నారు. రాయల నాగేశ్వరరావు చాలా సౌమ్యుడు, పార్టీ పట్ల వీర విధేయత కలిగిన వ్యక్తి, కానీ కావాలనే కొంత మంది పనిగట్టుకొని ఆయనను టార్గెట్ చేస్తున్నారు. అలాంటి వ్యక్తులు పార్టీ కోసం చేసిన ఒక పనిని తెలపాలంటూ సవాలు విసురుతున్నారు.

**అధిష్టానం చర్చలు నిజమేనా..?**

ఇప్పుడు ఎక్కడ విన్న నియోజకవర్గంలో రాయల నాగేశ్వరరావు హాట్ టాపిక్ అయ్యారు. ఆయన చేసిన వ్యాఖ్యల పట్ల అధిష్టానం దృష్టి సారించిందని, అలాగే పార్టీకి నష్ట కలగక ముందే నష్ట నివారణ చర్యలకు కాంగ్రెస్ అధిష్టానం దృష్టి పెట్టినట్టు సమాచారం. దానిలో భాగంగా నేడు, రేపు రాయల నాగేశ్వరరావు తో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు చర్చలు జరపనున్నట్టు తెలియ వస్తుంది. ఈ చర్చలు జరపడానికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో పాటు తుమ్మల కూడా రాయల ఇంటికి వెళ్లనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ చర్చలో రాయల నాగేశ్వరరావు భవిష్యత్ కు బరోసా ఇచ్చేలా ఉంటాయని తెలుస్తోంది. అలాగే వచ్చే ఎన్నికలో ఖమ్మం పార్లమెంట్ సీటు కోసం కూడా రాయల గట్టి పట్టు పట్టనున్నారు అని కూడా మరో సమాచారం. ఇప్పటికే ఎమ్మెల్సీ గా పోటీ చేసి ఓడిపోయారు. పాలేరు సీటు తనదే అనుకుంటున్న తరుణంలో ఆ సీటు కూడా చేజారితే ఎలా అనే ఆవేదన రాయల అనుచరులతో వ్యక్తం చేస్తున్నారు అంట ? అలాగే ఇప్పటివరకు నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, మా నాయకుడికి పార్టీనే న్యాయం చేయాలని అభిమానులు డిమాండ్ చేస్తున్నారు. చూడాలి రాయల భవిష్యత్ కు బరోసా దక్కేనా.? లేదా.? అనేది త్వరలోనే తెలుస్తుంది.

# అంత్యక్రియల్లో పాల్గొన్న మేడి ప్రియదర్శిని



రామన్నపేట, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన గుండాల రమేష్ గౌడ్ తండ్రి గుండాల వెంకటయ్య గౌడ్ మరణించారు. విషయం తెలుసుకున్న బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని బౌతికయాన్ని సందర్శించి, పూలమాలేసి నివాళులర్పించి, అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య గౌడ్, బెల్లి మల్లయ్య యాదవ్, మండల అధ్యక్షులు మేడి సంతోష్, మండల మహిళా కన్వీనర్ కక్కిరేణి శిరీష, ఉపాధక్షులు గుని రాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహా, మహిళా కార్యదర్శి బందెల అనిత, కోశాధికారి గట్టు రమేష్, చిట్యాల మండల కోశాధికారి మునుగోటి సత్తయ్య, బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు బియ్యం అందజేసిన వెంకటేష్ గౌడ్



తుర్కపల్లి, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన ధ్యానబోయిన స్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అట్టి కుటుంబానికి తన తండ్రి కీర్తి శేసులు కాబ్రెడ్ ఎరుకల కుమార స్వామి గౌడ్ జ్ఞాపకార్థంగా తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎక్స్ వైస్ సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ స్వంత నిధులతో 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జీరిపోతుల చంద్రయ్య, దానాబోయిన నర్సమ్మ బోందయ్య, నాయకులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, నర్సింలు మల్లేశం, యాకూబ్, వెంకటేశం, నవీన్, సత్యనారాయణ, పోచయ్య, కనకయ్య, రామస్వామి, తదితరులున్నారు.

# హైదరాబాద్ నాగార్జునసాగర్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం



**- ముగ్గురు మృతి మరో ముగ్గురు పరిస్థితి విషమం**

దేవరకొండ, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): దేవరకొండ నియోజకవర్గం, చింతపల్లి మండలం లోని నసర్లపల్లి వద్ద హైదరాబాద్ నాగార్జునసాగర్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు బైక్ ఢీకొని ముగ్గురు మృతి చెందారు మరో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉందని చింతపల్లి ఎస్సై తెలిపారు. ఎదురుగా వస్తున్న రెండు వాహనాలు ఢీకొని కారు బోల్తా పడడంతో కార్ లో ఉన్న ముగ్గురు చనిపోయారు మరో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండటంతో ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చింతపల్లి ఎస్సై తెలిపారు.

# మోడీ గొప్ప ప్రదాని ప్రజలకు ఎం కావాలో ఆయనకు బాగా తెలుసు

**- మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం**



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): ప్రజలకు ఏం కావాలో తెలుసుకొని ఆ పనులు చేసే గొప్ప ప్రదాని నరేంద్ర మోడీ అని మహిళా మోర్చా అధ్వర్యం లో కె శ్వేత అధ్యక్షతన చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించడానికి కృషి చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మహిళ బిల్లు కోసం కృషిచేసి సాధించిన ప్రదాని నరేంద్ర మోడీ కి యావత్ మహిళలోకం పక్షాన హార్దిక కృతజ్ఞతలు తెలియజేసారు. చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని దేశంలో మహిళ బిల్లు చర్చకు తీసుకొచ్చిన ఘనత ప్రదాని నరేంద్ర మోడీధీ అని,ఇవ్వాళ ఎంతో మంది మహిళలల చిరునవ్వుకు కారణం అయిందని అన్నారు. మహిళా బిల్లు ఆమోదంతో దేశవ్యాప్తంగా ఎంతో మంది మహిళలు ప్రజా ప్రతినిధులుగా మారానున్నారని మహిళలు ఆనందం వ్యక్తం చేసారు. ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి, మహిళా మోర్చా, యువమోర్చా నాయకులు, తధితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పు బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేత**



పెబ్బేరు. సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): పెబ్బేరు-వనపర్తి రోడ్డు విస్తరణలో భాగంగా పెబ్బేరు చౌరస్తా నుంచి జూరాల ప్రధాన కాలువ వరకు ఇళ్లను కోల్పోతున్న బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని పెబ్బేరు టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వోకు, స్థానిక ఎస్సై, మున్సిపల్ కమిషనర్ కు మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా ఇరువైపులా ఇళ్లను కోల్పోతున్న ఇంటి యజమానులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం చెల్లిస్తామని ఎలాంటి హామీ ఇవ్వకుండానే ఇళ్లను పడగొట్టడానికి పూనుకోవడం సరికాదన్నారు. ఇప్పటి వరకు మునిసిపల్ కమిషనర్ కానీ పాలకవర్గం గాని ఎలాంటి భరోసా ఇవ్వలేదని ఆరోపించారు. రోడ్డు వెడల్పుకు మేము వ్యతిరేకం కాదని నష్టపోయిన వారికి స్పష్ట మైన హామీ ఇవ్వాలన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఎక్కువగా నష్టపోతున్న ఇళ్లు, షాపులు ఎక్కువగా పేదలవే కానుక ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు కారుపాకల వెంకట రాములు, గంధం రాజు, బుర్ర మోనిరాములు యాదవ్, దయాకర్ రెడ్డి, షకీల్, సునీల్, రాములు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లును స్వాగతిస్తున్నాం

**- మాజీ ఎంపీపీ,ఎంపీపిల సంఘం జిల్లా కార్యదర్శి సుజాత రాజశేఖర్**

పెబ్బేరు, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): చట్టసభ లలో మహిళలకు 33% కోట రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తున్నట్లు మాజీ ఎంపీపీ, ఎంపీపీల సంఘం జిల్లా కార్యదర్శి సుజాత రాజశేఖర్ అన్నారు. బుధవారం పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని తెదేపా కార్యాలయంలో మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లు మహిళల గౌరవాన్ని మరింత పెంచిందని ఆకాంక్షించారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఈ బిల్లు ద్వారా చట్టసభలలో మహిళా ప్రాధాన్యత పెరిగినందుకు మహిళలకు చట్టాలపై మరింత పట్టు వస్తుందని, ప్రతి మహిళ సామాజిక, ఆర్థిక, రాజకీయంగా ఎదగాలన్నారు. చట్టసభలలో ప్రవేశించి భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ హక్కు ద్వారా చట్టాలు చేసే దిశగా పయనించాలని మహిళలను ఆమె కోరారు. ఈ సందర్భంగా మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# తవక్లాపూర్ మాజీ సర్పంచ్ దంపతులకు ఘన స్వాగతం



దేవరకొండ, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): డిండి మండలం, తవకలాపూర్ గ్రామంలో ఏ చిన్న ఆపద వచ్చిన నేనున్నానంటూ తన వంతు సహాయ సహకారాలు అందించే గొప్ప మనసున్న ఆదర్శ దంపతులు, ఊరంతా బంధు వరుసలతో ప్రేమగా పిలుచుకునే ఆత్మీయ బంధువులు తవకలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పొన్నగంటి అలివేలుకృష్ణయ్య అమెరికా పర్యటన ముగించుకొని వచ్చిన సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో స్వాగతం పలుకుతూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాగతం పలికినవారిలో వేముల వెంకటేశ్వరరావు, సంపంగి శ్రీను, గోరటి జైపాల్, మద్దెల అలేశ్వర్, గోరటి జనార్ధన్, మద్దెల వెంకటేష్, జక్కుల రమేష్, సంపంగి బాలకృష్ణ, కొప్పుల నాగేష్, బోడ శ్రీరాములు, గొడిచర్ల శ్రీను, గోరటి రవీందర్, తోకల మురళి, లింగసానిపల్లి హుజూర్, లింగసానిపల్లి నయీమ్ పాషా, చనమోని తిరుపతి, నూకం స్వామి, వంకేశ్వరం రవి, జక్కుల శ్రీశైలం, మహ్మద్ నజీర్, బుషరాజు రమేష్, తదితరులు ఉన్నారు.

# జన్మదినం సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనం అందజేత

**- లెంకల లక్ష్మీ సత్యనారాయణ రెడ్డి**

దేవరకొండ, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): మానవజన్మ లో పుట్టినందుకు తోటి మానవులకు అందులో వృద్ధులకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని లెంకల లక్ష్మీ సత్యనారాయణ రెడ్డి అన్నారు. తన జన్మదినం పురస్కరించుకొని వృద్ధులకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. బుధవారం రవీంద్ర భారతి హై స్కూల్ కరస్పాండెంట్ లెంకల లక్ష్మి సత్యనారాయణ రెడ్డి జన్మదినం సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి స్థానిక మహాలక్ష్మి మహిళా వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు ఒక రోజు భోజన వసతి కల్పించి,పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో పెద్దల పట్ల సేవా దృక్పదం కలగాలని విద్యార్థులను అక్కడకు తీసుకొని వెళ్ళి వారితో కొన్ని సేవా కార్యక్రమాలను చేయించారు. వృద్ధులు అనాథలు కారని వృద్ధులను ఆదుకునే ఆదరించాలని ఆమె తెలిపారు. తన పుట్టినరోజు విద్యార్థులు వృద్ధులతో సమక్షాన జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ లెంకల సత్యనారాయణరెడ్డి, వెంకటరెడ్డి, రామకృష్ణ, సూభాన్ అలి, జమీరొద్దిన్, దీప్తి, అఫ్సర్ బేగం, అనిస్, అనిత, అంకిత, మమత, భాగ్యలక్ష్మి, సంధ్యా, అంజుం, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ శ్రీనివాస్ నాయక్



పాలేరు, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండలం, నాయకనగూడెం గ్రామంలో గ్రామ రైతు కోఆర్డినేటర్ మండల వీర నాగులు తల్లి భద్రమ్మ ఇటీవల కాలంలో మృతి చెందగా బుదవారం వారి స్వగ్రామంలో భద్రమ్మ దశదినకర్మ కార్యక్రమానికి ఎంపీపీ శ్రీనివాస్ నాయక్ హాజరై భద్రమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యులు కంచర్ల వీరారెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు చాట్ల పరుశురాం, మాజీ సర్పంచ్ చిలకపత్తిని రాములు, సుధాకర్ రెడ్డి, బుడగ వెంకన్న, తేజవాత్ శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# వరి పొలాలను సందర్శించిన ఏఓ ఆర్.వాణి

పాలేరు, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండలంలోని భగత్ వీడు గ్రామంలోని వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో అగ్గి తెగులు బ్యాక్టీరియా ఎండాకు తెగులును గమనించడం జరిగిందని తెలియజేశారు. ప్రస్తుతం వరిలో బ్యాక్టీరియా ఎండాకు తెగులును గమనించడం జరిగిందని, ఈ తెగులు ఆశించిన వరి పైరు యొక్క ఆకులు అంచుల వెంబడి పసుపు రంగులో అలల మాదిరిగా ఏర్పడి పైనుండి కిందకు ఎండిపోతాయని, ఈ తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు, ప్లాంటమైసిన్ 0.4 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా వరిలో అగ్గి తెగులు నివారణకు వరి పొలంలో, గట్ల మీద ఉన్న కలుపు మొక్కలను తీసివేయాలని సూచించారు. ప్రారంభ దశలో నివారించనట్లయితే తదుపరి దశలో మెడ విరుపు ఆశించి తీవ్ర నష్టం కలిగిస్తుందని తెలియజేశారు. ఈ తెగులు నివారణకు కార్బెండజిమ్ మందును ఎకరానికి 100 గ్రాములు చొప్పున లేదా ట్రైసైక్లజోల్ 75% ఎస్పీ ఎకరానికి 200 గ్రాములను పిచికారి చేయడం వల్ల నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఉపేందర్, రైతులు పాల్గొన్నారు.



# భువనగిరి లో ప్రారంభమైన లఘు చిత్ర చిత్రీకరణ







భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): భారతీయ వివాహ వ్యవస్థ చాలా బలమైనది, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు వివాహ వ్యవస్థ ను నిర్వీర్యం చేస్తుందనే సందేశాన్ని కనులకు కట్టినట్లు చూపించే లఘు చిత్రం చిత్రీకరణ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని శృతి నగర్ లో బుధవారం ప్రారంభమైంది. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పేదరికం నిర్మూలన, వివాహ వ్యవస్థ ప్రాముఖ్యత ను తెలియజేసే సంఘటనలు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య సలహాదారులు, షార్ట్ ఫిల్మ్ & డాక్యుమెంటరీ డైరెక్టర్ సాయి ప్రసాద్ దర్శకత్వంలో నటీనటులు నటించారు మొదటగా భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగాలు చేస్తూ వారు, వారి వారి కుటుంబాలకు ఇచ్చే ప్రాముఖ్యత ను దర్శకులు చాలా అద్భుతంగా చిత్రీకరించారు. నటీనటులు సహజత్వం తో నటించారు. ఈ కార్యక్రమంలో షార్ట్ ఫిల్మ్ & డాక్యుమెంటరీ డైరెక్టర్ సాయి ప్రసాద్ యాదాద్రి భువనగిరి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య, షార్ట్ ఫిల్మ్ & డాక్యుమెంటరీ నటీనటులు, టెక్నికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విధాన పరిషత్ ను రద్దు చేయాలి

**- టివివిపి ఉద్యోగుల జెఏసి డిమాండ్**



ఆలేరు, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): తెలంగాణా వైద్య విధాన పరిషత్ ను వెంటనే రద్దు చేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ గా మార్చాలని, టివివిపి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, వైద్య విధాన పరిషత్ ఎంప్లాయిస్ జేఏసీ ఆలేరు శాఖ డిమాండ్ చేసింది. టివివిపి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భుధవారం ఆలేరు సిహెచ్సి ఆసుపత్రి ముందు ఉద్యోగులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా జేఏసి సభ్యులు మాట్లాడుతూ టివివిపి ని రద్దు చేసి వైద్య విధాన పరిషత్ ఉద్యోగు 010 పద్దు కింద ట్రెజరీ ద్వారా జీతాలు ఇవ్వాలని అన్నారు. మెడికల్ కాలేజీలుగా అప్ గ్రేడ్ అయిన టివివిపి వైద్యశాలలలోని ప్రమోషన్ పోస్టులను అదేవిధంగా ఉంచి అవసరం ఉన్న పోస్టులను క్రియేట్ చేస్తూ స్టాప్ రిస్ట్రక్చర్ చేయాలని డిమాండ్ చేశారు. వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల అందరిని ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులరైజ్ చేసి డిఎంఈ లో కలవడానికి ఆప్షన్ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా 317 జివో అమలు చేసి ప్రమోషన్స్ ఇవ్వాలని తెలంగాణ లోని 33 జిల్లాలకు ప్రతి జిల్లాకు ఒక డిసిహెచ్ఎస్ పోస్టు చొప్పున 33 జిల్లాలకు అందుబాటులో ఉంచాలని అన్నారు. వైద్య విధాన పరిషత్ లో పదోన్నతి లేని కేటగిరి ఉద్యోగులకు పదోన్నతి వసతి, పిఆర్సి కల్పించి, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ప్రతి నెల మొదటి తారీఖున జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం చెల్లించి శానిటేషన్ వారికి కనీస వేతనాలు ఇవ్వాలని నాలుగో తరగతి రెగ్యులర్ సిబ్బంది అందరికీ ఇన్ సర్వీస్ ట్రైనింగ్ డిఆర్ఏఎల్ టి,సిఆర్ఏ ఇప్పించి పదోన్నతి కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి బిడ్డకి మెడికల్ సీటు

**- అభినందనలు తెలియజేసి శాలువాతో సన్మానం**

**- గ్రామ సర్పంచ్ కొంగర విష్ణు వర్ధన్**

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల్ మండలం, ఆరుట్ల గ్రామానికి చెందిన పిడుగు సింధు నీట్ లో మెడికల్ సీటు సంపాదించడం తో ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణు వర్ధన్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేసారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే మెడికల్ (ఎంబిబియస్) పోటీ పరీక్ష నీట్ లో, ఆరుట్ల గ్రామానికి చెందిన పిడుగు సింధు అనే బీద విధ్యార్థినికి మెడికల్ సీటు కేటాయించ బడింది. ఈ సందర్బంగా సర్పంచ్ కొంగర విష్ణు వర్ధన్ మాట్లాడాడుతూ దినసరి కూలీ పని చేస్తున్న పిడుగు సత్య నారాయణ కూతురు పిడుగు సింధు ముదిరాజ్ కు ఏప్రిల్ 2021 సం లో ఆరుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పరీక్షలో క్లాస్ టాపర్ గా నిలిచిందనీ నీట్ పోటీ పరీక్షలో మెడికల్ సీటు పొందడం అభినందనీయమని, ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థులు సింధు ను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో ఉపసర్పంచ్ పాండాలా జంగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ లు అనంగల్ల యాదయ్య, మోహన్ నాయక్, వార్డు సభ్యులు శివ కుమార్, హై స్కూల్ స్కూల్ చైర్మన్ నూకం రాజు, మోడల్ స్కూల్ చైర్మన్ నూతన గంటి శేఖర్, గ్రామ పెద్దలు గుడ్డిమల్లి చంద్రయ్య, మెండు వెంకట్ రెడ్డి, కావలి దర్శన్, యాదగిరి రెడ్డి, అనిల్ రాజు, మద్దెల రాజు, యువకులు వస్పరి కుమార్, ఎండీ ఆస్సు, పాండాలా శ్రీను, బత్తుల రాజు, పిడుగు శివ తధితరులు పాల్గొన్నారు.



# పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీలో రూ.12.64కోట్లతో వివిధ అభివృద్ధి పనులు

**- శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ కేంద్రంలో చెక్ పోస్ట్ నుండి సాగర్ రోడ్డు వెళ్లే దారిలో (చాకరి వాగు, చెన్న వాగు వద్ద) 5.45 కోట్ల రూపాయల నిధులతో నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జ్ కు,పెద్దఅంబర్ పేట్ మున్సిపల్ కేంద్రం నుండి పసుమాముల వరకు 4.50 రూపాయల కోట్ల నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, తట్టిఅన్నారంలోని పలు కాలనీల్లో నిర్మించనున్న 1.38 కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి, కుంట్లూర్ లో 1.31కోట్ల రూపాయల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లు వరద నీటి కాలువల పనులకు ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, కమిషనర్, వివిధ అధికారులు, నాయకులు తధితరులు పాల్గొన్నారు.





# పోస్టర్ను ఆవిష్కరించిన సర్పంచ్ మనిష్ గౌడ్

భువనగిరి, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): మండలంలోని వడాయిగూడెం గ్రామంలో సర్పంచ్ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఉదయం గణేష్ మండప నిర్వాహకులకు రాచకొండ పోలీస్ వారి ముఖ్య సూచనల పోస్టర్ ను ఆవిష్కరించారు. అలాగే గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛత హీ సేవా పక్షోత్సవాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించగా అందులో పాల్గొన్నారు. అలాగే నూతన సిసి రోడ్లు నిర్మాణం కోసం ఊరు మొత్తం తిరిగి పరిశీలించారు.

గ్రామ దుర్గమ్మ దేవలయ ఆవరణలో ఓపెన్ జీమ్ ఏర్పాటు చేయగా కొబ్బరికాయ కొట్టి జిమ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్, ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ గౌడ్, గ్రామ కార్యదర్శి అమని, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా కౌన్సిలర్ నాయిని పూర్ణ చందర్ అరుణను అరెస్టు

**– నిరసిస్తూ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా**
**– పోత్నక్ ప్రమోద్ కుమార్**




భువనగిరి టౌన్, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): డ్రైనేజీ సమస్య కొరకు పురపాలక సంఘ కార్యాలయంలో శాంతియుతంగా నిరసన తెలియజేయడానికి కార్యాలయమునకు వచ్చినటువంటి నాలుగో వార్డ్ అధికార పార్టీ కౌన్సిలర్ నాయిని అరుణ పూర్ణచందర్ ను పోలీసుల అండతో అరెస్టు చేయించడానికి నిరసిస్తూ నేడు భువనగిరి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి తెలంగాణ రాష్ట్ర పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నుకోబడినటువంటి ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యల కొరకు పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని ప్రజల సమస్యలను పరిష్కరించడం కొరకు కార్యాలయంలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తే పోలీసుల అండలతో అరెస్టు చేయించడం శోచనీయమని సిగ్గుచేటని మహిళా కౌన్సిలర్ అని చూడకుండా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం ఎంతవరకు సమంజసం అని అధికార పార్టీకి చెందినటువంటి చైర్మన్ మరియు ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ప్రజల సమస్యలను తెలియజేయడం కోసం మున్సిపల్ కార్యాలయానికి వచ్చినటువంటి మామూలు పౌరుడిని అయినా గౌరవించి సమస్యను వినే విధంగా పరిష్కరించే విధంగా చైర్మన్ మరియు కమిషనర్లు కలిసి సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత వారిపై ఉన్నదని మరిచి అధికార అహంతో మహిళా కౌన్సిలర్ను ఇబ్బంది పెట్టడం వారి విజ్ఞతకే దీనిపైన తక్షణమే ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఆయనపై ఉందన్నారు. తక్షణమే నాలుగో వార్డు రాగిర్ ప్రాంతంలో ఉన్నటువంటి మురికి కాలువ సమస్యను పరిష్కరించే విధంగా నిధులు కేటాయించి పనులను ప్రారంభించి ప్రజా సమస్యలను తీర్చాల్సిన బాధ్యత ఎమ్మెల్యే స్వీకరించాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్, 26వ వార్డు కౌన్సిలర్ వీరపాక నరసింహ, 27 వార్డ్ కౌన్సిలర్ నజీమా నస్రిన్ సలావుద్దీన్, 28వ వార్డ్ కౌన్సిలర్ కైరం కొండ వెంకటేష్, 19వ వార్డ్ కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మి కృష్ణ యాదవ్, 34 వ వార్డు కౌన్సిలర్ కోళ్ల దుర్గా గంగాభవాని, నాయకులు గ్యాస్ చిన్న కాలియా, నాగరాజ్, బట్టు సందీప్, వడిచర్ల శరత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లులో బీసీ మహిళలకు వాటా కల్పించాలి

**– బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్ డిమాండ్**



రాజాపేట, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): మహిళలకు చట్టసభల్లో 33 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహించి మంగళవారం లోక్ సభ లో మహిళాబిల్లు ప్రవేశపెట్టిన నేపథ్యంలో మహిళా బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేక వాటా కల్పించకుండా మహిళా బిల్లు ప్రవేశ పెట్టడం పట్ల కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రాజపేట మండల కేంద్రంలో స్వామి వివేకానంద చౌరస్తా నుండి గాంధీ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మహిళా బిల్లు ముసుగులో బీసీ మహిళలకు ప్రాతినిధ్యం కల్పించకపోతే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. 70 సంవత్సరాలుగా స్వతంత్ర భారతదేశంలో శ్రమతోని సంబంధం లేని వర్గాలు ఈ దేశాన్ని పరిపాలించాయన్నారు. మహిళా బిల్లు ముసుగులో దొరల స్థానంలో మళ్లీ దొరసానులకు పట్టం కట్టే విధానానికి స్వస్తిపలిపాలన్నారు. శ్రామిక కులాలకు ప్రాతినిధ్యం లేని మహిళా బిల్లును మేము వ్యతిరేకిస్తామన్నారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు వాటా విషయంపై అన్ని రాజకీయ పక్షాలు తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందన్నారు. బీసీ ప్రధాని ఉండి కూడా మహిళా బిల్లులో బీసీ మహిళల ప్రాతినిధ్యాన్ని ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. మహిళా బిల్లులో శ్రామిక కులాలకు భాగస్వామ్యం కల్పించినప్పుడే ఆ బిల్లుకు సార్ధకత ఉంటుందన్నారు. అదేవిధంగా చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు బీసీల సంక్షేమాన్ని విస్మరించడం తగదన్నారు. బీసీల సంక్షేమాన్ని విస్మరించే పార్టీలకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నేత మోత్కుపల్లి రాజు, యువజన సంఘం నాయకుడు చాడ శ్రవణ్, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపం దగ్గర మైనార్టీ నాయకుల అన్నదానం





వనపర్తి టౌన్, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ మైనార్టీ నాయకులు బుధవారం జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ కాలనీలో కొలువుదీరిన మహాదేవ్ వినాయక చవితి మండపం దగ్గర మహిళలు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కాంగ్రెస్ మైనార్టీ నాయకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వినాయక మండపాల వద్ద మైనార్టీ నాయకులు అన్నదానం చేయడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు. హిందూ ముస్లింల ఐక్యత చాటేవిధంగానే అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ మైనార్టీ నాయకులు తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వినాయకుని ప్రార్థించినట్లు వారు వెల్లడించారు. కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షుడు సమ్మద్ మియా, నాయకులు మీర్జా మునిర్, సయ్యద్ భాష, గౌస్ బీన్, సులేమాన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్, నిర్వాహకులు టింకు యాదవ్, చరణ్సాగర్, శశాంక్ సాగర్, గోపికృష్ణ, అక్షిత్, రామ్ చరణ్, రిషి, గౌతమ్ మరియు న్యూటన్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# భువనగిరి జిల్లా బిజెపి పార్టీకి షాక్

**– జిల్లా కార్యదర్శి పదవికి గర్దాస్ సురేష్ రాజీనామా**
**– పార్టీ అవలంబిస్తున్న తీరే కారణం**
**– ఇలా ఉంటే పని చేయడం కష్టమే..**





రామన్నపేట, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): భువనగిరి జిల్లా బిజెపి పార్టీకి భారీ షాక్ తగిలింది.జిల్లా కమిటీ కార్యదర్శి గా ఉన్న గర్దాసు సురేష్ రాజీనామా ప్రకటించారు. సురేష్ జిల్లాలోని రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ గా పదవితో పాటు, పార్టీలో భువనగిరి జిల్లా బిజెపి పార్టీ కార్యదర్శి గా కొనసాగుతున్నారు. బుదవారం రోజు బిజెపి పార్టీ పదవికి, తన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు, జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర అధ్యక్షులకి ఒక లేఖ ద్వారా రాజీనామా ప్రకటించారు. తన రాజీనామా కి పార్టీ చేస్తున్నటువంటి కార్యకలాపాలు నచ్చక, తాను 35 సంవత్సరాలు బిజెపి పార్టీలో పనిచేస్తున్నానని, నేడు బిజెపి రాష్ట్ర నాయకత్వం అవలంబిస్తున్నటువంటి తీరు బాగోలేదని, మనస్థాపానికి గురై తాను పార్టీ నుండి వైదొలుగుతున్నానని రాతపూర్వకంగా ప్రకటించారు. ఇలాంటి సీనియర్ నాయకులు పార్టీ నుండి వైతోలగడం పార్టీకి నష్టం కలిగించే అవకాశం ఉన్నదని పార్టీ లో చర్చలు జరుగుతున్నాయి.

# అంగన్ వాడి కేంద్రాలతో టిహెచ్ఆర్





భువనగిరి, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): అంగవాడి కేంద్రాలలో ఆయా అంగన్వాడీ టీచర్లు ధర్నాలో ఉన్నందువలన 9 -9 -23 నుండి 30 – 9 – 23 వరకు తల్లులకు పిల్లలుకు, గర్భిణీ బాలింతలకు అంగన్వాడి కేంద్రమును డోర్ లాక్ తాళం పగుల గొట్టి పౌష్టిక ఆహార సామాగ్రిని టీహెచ్ఆర్ ఇవ్వనైనది. ఈ కార్యక్రమంలో కె.పద్మ, నర్మద సినియర్ అసిస్టెంట్ ఊర్మిళ, పాల్గొన్నారు. సూపర్ వెజల్లో అర్బన్ – ఐ ఎసి లతో డోరులాక్, తీపించి, పగలగోటి టి హెచ్ ఆర్ ఇచ్చిన సూపరేజరు మొత్తము 23 సెంటర్లలో అందజేశారు.

# ఎస్సీ వర్గీకరణ కు చట్ట బద్దత కల్పించాలని రాస్తా రోకో



దామరచర్ల, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు నేడు దామరచర్ల మండల జాతీయ రహదారి మీద మీద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సందాల శంభయ్య మాదిగ ఆధ్వర్యంలో రాస్తా రోకో చేపట్టారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జి కందుకూరు సోమయ్య మాదిగ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ అధికారం లోకి వచ్చిన వెంటనే 100రోజుల్లో ఎస్సీ వర్గీకరణ కు చట్ట బద్ధత కల్పిస్తామని చెప్పి ఇప్పటి వరకు చట్ట బద్ధ త కల్పించక పోవడం మాదిగల ను వారి ఉపకూలాలను మోసం చెయ్యడమే అవుతుందని వర్గీకరణ పై కేంద్ర మంత్రి అమిత్ షా అనేక సందర్భాల్లో ఎస్సీ వర్గీకరణ కు బీజేపి అనుకూలంగా ఉందని చెప్పడం జరిగింది. బీజేపి పార్టీ ఇచ్చిన మాట ప్రకారం జరుగుతున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల లోనే చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే టిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల ఎంపీలు ఎస్సీ వర్గీకరణ అంశం పై జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల లో గళం విప్పాలని బీజేపి పై వొత్తిడి తేవాలని అన్నారు. లేదంటే సమిపిస్తున్న ఎన్నికల్లో మీ పార్టీలకు తగిన బుద్ది చేపుతమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మిర్యాలగూడ నియోజవర్గ ఇన్చార్జి మచ్చ ఏడుకొండలు మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ఎఫ్ నియోజకవర్గ ఇన్చార్జి గడుసు సతీష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్ సంద్ర నాగరాజు మాదిగ, సందాల విజయబాబు, ఆకారపు గోపాల్, చందాల బుజ్జిబాబు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కోట చంద్రబాబు మాదిగ, ఎంఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షులు మేడి సందీప్ మాదిగ, సందాల క్రాంతి, సంఘాల పవన్, కదురు సందీప్, సందాల వంశి, సందాల నాగరాజు, తదితులు పాల్గొన్నారు.

# ఘనంగా గణనాధుల పూజలు

**– పూజలో పాల్గొన్న వంగూరు ప్రమోద్ రెడ్డి**
**– రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు**





వనపర్తి టౌన్, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణంలో చాలా చోట్ల గణేష్ మండపాలు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా వనపర్తి పట్టణంలోని 7వార్డ్ లో కొలువై ఉన్న గణనాధుని వనపర్తి నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగురు ప్రమోద్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పూజ అనంతరం ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయుషారోగ్యాలతో జీవించాలని గణనాధుని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలోని యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# యాదాద్రి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**– బస్సు బోల్తా పడి ఇద్దరు మృతి**
**– పలువురికి గాయాలు, ఆస్పత్రికి తరలింపు**









భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే భువనగిరి జిల్లా, అడ్డగూడురు మండలం, బోడ్డుగూడెం సమీపంలో ఆర్టీసీ బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, పలువురికి తీవ్రగాయాలయ్యాయి. మృతులలో ఒకరు జిల్లాలోని చిన్న పడిశాల గ్రామానికి చెందిన చుక్క యాకమ్మ భర్త పాపయ్య గా, మరొకరు కోటమర్తి గ్రామానికి పంచాయితి కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న కొండ రాములు గా గుర్తించారు.
గాయాలైన వారిని తిరుమలగిరి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ప్రమాదంలో మృతి చెందిన వారి మృతదేహాలను రామన్నపేట ఏరియా హాస్పటల్ కి తరలించి, పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అందజేశారు. సంఘటన పై అడ్డగూడుర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు

# పూర్వ విద్యార్థుల చేయూత



ఆలేరు, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): మండలంలోని కొలనుపాకలో తనచిన్ననాటి మిత్రుడు నర్సోజి మృతి చెందడంతో 1995–96 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు బుధవారం నర్సోజి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం నర్సోజి కుటుంబ సభ్యులకు రూ.17,500/- రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుర్రాల బాలరాజు, సర్వర్ పాషా, పోతు వినయ్, బైరివెంకన్న గౌడ్, గణేష్, తదితరులు ఉన్నారు.

# కలెక్టరేట్ ఎదుట ధర్నాలో పాల్గొన్న రాజపేట అంగన్వాడీలు



రాజాపేట, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): అంగన్వాడీ టీచర్లు ఆయాలు సెంటర్లకు తాళాలు వేసిసమ్మె చేస్తుండగా ప్రభుత్వం స్పందించకపోవడం తో బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట జిల్లాలోని అన్ని మండలాల వారితో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న మాట్లాడుతూ ముఖ్య మంత్రి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# కప్పల రవి కుమార్ ని సన్మానించిన మేడి ప్రియదర్శిని



రామన్నపేట, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన కప్పల రవి కుమార్ (పరిటాల రవి) సర్వాయి పాపన్న గీత కార్మికుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా పదవి స్వీకరించిన సందర్భంగా వారిని రామన్నపేట జె పి ఫంక్షన్ హాల్ లో బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య గౌడ్, బెల్లి మల్లయ్య యాదవ్, మండల అధ్యక్షులు మేడి సంతోష్, మండల మహిళా కన్వీనర్ కక్కిరేణి శిరీష, ఉపాధక్షులు గుని రాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహా, మహిళా కార్యదర్శి బందెల అనిత, కోశాధికారి గట్టు రమేష్, చిట్యాల మండల కోశాధికారి మునుగోటి సత్తయ్య, బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నువ్వు లేని లోటు తీరనిది

**– నీ పాట, మాట ఎప్పుడు మా మదిలో ఉంటాయి**

**– సాయిచంద్ కు నివాళులర్పించిన మంత్రి నిరంజన్ రెడ్డి**



వనపర్తి టౌన్, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): సాయి చంద్ జయంతి సంర్భంగా హైదరాబాద్ మంత్రులు నివాస సముదాయంలో వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ని వాళు లర్పించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలం గాణ ఉద్యమంలో, తెలంగాణ పునర్నిర్మాణంలో తన మాట, పాటతో ప్రజలను చైతన్యపరిచి, అకాలమరణం చెందిన కవి, గాయకుడు కీ?శే సాయి చంద్, నువ్వు లేని లోటు తీరనిది, నీ పాట మాట ఎల్లప్పుడూ మా మదిలో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టెక్నాలజీని ఉపయోగించుకోవాలి

ఆదిలాబాద్ : కేసుల దర్యాప్తులో పోలీస్ సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని ఆదిలాబాద్ ఎస్పీ డీ ఉదయ్‌కుమార్ రెడ్డి సూచించారు. ప్రతి గ్రామంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రజలను అవగాహన కల్పించాలని చెప్పారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ సందర్శించారు. ఆదిలాబాద్ రూరల్ సీఐరఘుపతి, ఎస్ఐజీ నాగనాథ్ పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు స్వాగతం పలికారు. సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి. అనంతరం ఎస్పీ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం ప్రత్యేకంగా ఒక్కొక్కరితో మాట్లాడి పలు సూచనలు చేశారు. విచారణ పూర్తయిన కేసుల్లో తదుపరి ఉత్తర్వులను తీసుకొని వాహనాలను తిరిగి ఇచ్చేలా చూడాలని సూచించారు. ఠాణా పరిధిలో ఉన్న కేసుల ప్రస్తుత స్థితిగతులు, కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసు వివరాలను తెలుసుకున్నారు.

# ఘనంగా కప్పల(పరిటాల) రవి కుమార్ గౌడ్ పదవి బాధ్యతలు

**– భువనగిరి జిల్లా అధ్యక్షులు గా ప్రమాణ స్వీకారం**

**– ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్**

**– హాజరైన సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం కార్యవర్గం**

**– పాల్గొన్న వివిధ గౌడ సంఘాల ప్రతినిధులు**













భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20(తీన్మార్ న్యూస్): సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం భువనగిరి జిల్లా అధ్యక్షులు గా కప్పల(పరిటాల) రవి కుమార్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం రోజు జిల్లాలోని రామన్నపేట మండల కేంద్రంలోని జేపీ పంక్షన్ హాల్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో భువనగిరి జిల్లా అధ్యక్షులుగా రవి కుమార్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకుని, ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్రంలోని వివిధ గౌడ సంఘాల రాష్ట్ర ప్రతినిధులు పాల్గొని రవి కుమార్ గౌడ్ ను సన్మానించి, అభినందనలు తెలియజేశారు. జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నఅన్ని సంఘాలలక్ష్యం బహుజన రాజ్యాధికార స్థాపన గానీ ఉన్నదని సంఘాలు వేరైనా నినాదం ఒకటే అని గౌడుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలతో సభలో ప్రసంగించారు. అనంతరం పరిటాల రవి మాట్లాడుతూ నామీద నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతలు అప్పగించిన ప్రతి గౌడ బాంధవులకి ధన్యవాదాలు తెలుపుతూ, జిల్లాలో ప్రతి మండలం,గ్రామ గ్రామాన పర్యటించి, గౌడ కులస్తుల సమస్యలు తెలుసుకుని, పరిష్కార దిశగా అడుగులు వేస్తూ, గౌడ జాతి అభ్యున్నతికి తోడ్పడి,సంఘం బలోపేతం కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికలకి సహకరించిన సంఘం లోని ప్రతి ఒక్క ప్రతినిధికి ధన్యవాదాలు తెలియజేశారు. గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ గౌడులు తలుచుకుంటే జరగనిది ఏమీ ఉండదని, ఏదైనా చేయాలని ఉక్కుపాదం మోపితే నెరవేరే వరకు వదలని వీరులని, జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన పర్యటించి, గౌడ కులస్తుల సమస్యలు తెలుసుకుని, పరిష్కార దిశగా అడుగులు వేసి, ఎవరికి ఏ సమస్య వచ్చిన మన ముందుకు వచ్చి, పరిష్కారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్‌గౌడ్, గౌరవ అధ్యక్షులు జనగాని (కలర్) సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర గౌరవ సలహాదారులు గోపగాని సారయ్య గౌడ్, కోల లక్ష్మణ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంపునూరు మల్లేశం గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి పరశురాములుగౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాడగోని బుచ్చయ్య గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి గుడిపాల రాజేశం గౌడ్, రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి అంజన్న గౌడ్, గోపగాని మీనయ్య గౌడ్, స్వామి గౌడ్, సర్వాయి పాపన్న మోకు దెబ్బగౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్సర్ సోమన్న గౌడ్, పంజాల సత్తయ్య గౌడ్, సమ్మయ్య గౌడ్, వివిధ గ్రామాల గౌడ సంఘాల అధ్యక్షులు, నాగరాజు గౌడ్, కొండ మల్లేశం గౌడ్, బత్తుల గణేష్ గౌడ్, కొండ మల్లేష్ గౌడ్, కల్లూరి శివ కుమార్ గౌడ, వీరమల్ల పరుశురాం గౌడ్, మహేష్ గౌడ్, తండు వెంకన్న గౌడ్, బాల నర్సింహా గౌడ్, తదితర గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల బాధ్యత కన్నబిడ్డలదే



నారాయణపేట : వృద్ధాప్యంలో తల్లిదండ్రుల బాగోగులు చూసుకునే బాధ్యత కన్నబిడ్డలదేనని కలెక్టర్ శ్రీహర్ష పేర్కొన్నారు. వయో వృద్ధులు తమ సమస్యలను ప్రభుత్వానికి చెప్పేందుకు ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ వెబ్ పోర్టల్‌ను కలెక్టర్ తన చాంబర్‌లో ప్రారంభించి మాట్లాడారు. తల్లిదండ్రుల పోషణపై నిర్లక్ష్యం వహిస్తే వారి పిల్లలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటు చేశామన్నారు. వయో వృద్ధులు నేరుగా ఆర్డీవోకు దరఖాస్తు చేసుకోవాలని లేదా ఈఎస్ఎస్ ఇన్‌జోర్ సిటిజన్స్.సీజీజీ. జీఓవీ.ఇన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, టోల్ ఫ్రీ నంబర్ 14567కు కాల్ చేయాలని కలెక్టర్ కోరారు. సమాచారం అందుకున్న సిబ్బంది నేరుగా జిల్లాలో వయో వృద్ధులను ఆశ్రమానికి తరలిస్తారన్నారు. అంతకుముందు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి భూ సమస్యలు, దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై ఫిర్యాదులను స్వీకరించి మాట్లాడారు. భూములకు సంబంధించి మార్పులు చేర్పులు తదితర అంశాలపై ధరణి పోర్టల్‌లో మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కోస్గి మునిసిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సంబంధిత మునిసిపల్, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న గ్రంథాలయం, బస్టాండ్ ఆవరణలో రూ.50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. రూ.80 లక్షలతో బృందావన్ కాలనీలో పార్కు, రూ.40 లక్షలతో బ్యాట్‌మెంటన్ కోర్టు పనులు, రూ.1.80 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, రూ.మూడు కోట్లతో బంధం చెరువు మినీ ట్యాంక్ పనులకు శంకుస్థాపన చేయడానికి ఏర్పాట్లు చేయా లన్నారు. సంబంధిత పనుల పూర్తికి అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, కమిషనర్ శశిధర్, ఏఈ జ్ఞానేశ్వర్‌రెడ్డి, ఆయా శాఖల ఇంజనీయర్లు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి





భూదాన్‌పోచంపల్లి, : కేంద్రంలోని బీజేపీ సర్కారు అవలంభిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పిలుపునిచ్చారు. ఇంటింటికీ సీపీఐ కార్యక్రమంలో భాగంగా పెద్దరావుపల్లి గ్రామంలో నిర్వహించిన సీపీఐ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో మతతత్వ బీజేపీ ప్రభుత్వరంగ సంస్థలైన విమానయాన, రైల్వే, టెలికం, బ్యాంకింగ్ రంగాలను ప్రైవేటు పరం చేసి, కార్పొరేట్ శక్తులైన ఆదాని, అంబాని లాంటి వారికి అప్పజెప్పిందన్నారు. ప్రజల పక్షాన నిలిచే వామపక్ష రైతు సంఘాలు ఒక ఏడాదిపాటు పోరాడి 725 మంది రైతులు ప్రాణత్యాగం చేసి వ్యవసాయ నల్లచట్టాలను రద్దు చేసేవరకు పోరాటాలు సాగించి విజయం సాధించాయని అన్నారు. బీజేపీ ప్రభుత్వం గద్దె దిగేవరకు ప్రజాపోరాటాలు సీపీఐ పక్షాన సాగించాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు ఒక నెల రోజుల పాటు ఏప్రిల్ 14నుంచి మే 14 వరకు వివిధ రూపాల్లో ప్రచారాలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి గోడల్ల నాగభూషణ్ మాట్లాడుతూ మండల ప్రజలు, మేధావులు, విద్యార్థులు, యువకులు, రైతులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో హాజరై ఈనెల 6, 7 తేదీల్లో జరిగే రెండు రోజుల బైక్‌ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ సభలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు బోడ సుదర్శన్, గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి పబ్బు యాదయ్య, సీపీఎం మండల కార్యదర్శి గోడల్ల నాగభూషణ్, సీపీఐ నాయకులు బీమగాని నర్సింహ, సుర్కంటి సాయిరెడ్డి, మిర్యాల కృష్ణమూర్తి, సంగెం గణేష్, పొన్నమోని కృష్ణ, పర్వతం రంగయ్య, నరసింహ, యాదగిరి పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపులో జాప్యంతో రైతులకు ఇక్కట్లు




చౌటుప్పల్ : కొనుగోలు కేంద్రాలలో తూకాలు వేసిన ధాన్యం తరలింపు, అన్‌లోడింగ్‌లో జరుగుతున్న తీవ్ర జాప్యంతో రైతులు ఇబ్బందులు నానా పడుతున్నారని చౌటుప్పల్ పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి అన్నారు. ధాన్యం లిఫ్టింగ్, అన్ లోడింగ్‌ల లో జరుగుతున్న జాప్యం పై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో ? చైర్మన్ దామోదర్‌రెడ్డి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లల తూకాలు వేసిన ధాన్యాన్ని సకాలంలో లిఫ్టింగ్ చేయకపోవడం, మిల్లులకు తరలించిన ధాన్యాన్ని అన్‌లోడింగ్ చేయకుండా జాప్యం చేయడం వంటి సమస్యలతో అనేక ఇబ్బందులు పడవలసి వస్తోందని ఆయన అన్నారు. తూకాలు వేసిన ధాన్యాన్ని వెంట వెంట లిఫ్టింగ్ చేయక పోవడంతో ఇతర రైతులకు చెందిన ధాన్యాన్ని తూకాలు వేయించలేక పోతున్నామని, తూకాలు వేసిన ధాన్యం రోజుల తరబడి లిఫ్టింగ్, అన్‌లోడింగ్ జరగక పోవడంతో కిలోల కొద్ది తరుగు వస్తోందని, ఈ తరుగును ఎవరు భరించాలని ఆయన ప్రశ్నించారు. వీటికి తోడుగా తూకాలు వేస్తున్న హమాలీలకు కూడ కనీస కూలి గిట్టుబాటు కావడం లేదని, లిఫ్టింగ్, అన్‌లోడింగ్ సమస్యలు కొనసాగిన పక్షంలో చివరకు తూకాలు వేసేందుకు హమాలీలు దొరకని పరిస్థితి ఏర్పడుతుందని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుంచి తూకాలు వేసిన ధాన్యాన్ని తరలించేందుకు కాంట్రాక్ట్ తీసుకున్న వ్యక్తి వద్ద సరిపడా లారీలు లేవని, కాంట్రాక్టర్‌కు జవాబుదారీ తనం లేకపోవడంతో ట్రాన్స్‌పోర్టింగ్ సమస్య తలెత్తుతోందని ఆయన అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. మండలంలోని 15 కొనుగోలు కేంద్రాల ద్వారా 410 మంది రైతుల నుంచి 44, 608 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని ఆయన అన్నారు. సమీక్షలో ఏవో ఎం. నాగరాజు, ఏఇవోలు వెన్నెల, శంకరయ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు పబ్బతి వెంకటయ్య, దౌడి శ్రీశైలం, మిల్లర్లు పాల్గొన్నారు.

# ఆర్వోబీ సర్వీసు రోడ్లు పూర్తయ్యేదెన్నడు ?



గద్వాల: పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జికి ఇరువైపులా ఏర్పాటు చేయాల్సిన సర్వీసు రోడ్డు పనులు ఏళ్ల తరబడి కొనసాగుతుండటం వాహన దారు లకు ఇబ్బందిగా మారింది. 2014లో మంజూరైన రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను ఏడాది ఆలస్యంగా 2015లో ప్రారంభించారు. అంతకు ముందే ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయాల్సిన సర్వీసు రోడ్లను నామమాత్రంగా వేసి వదిలేశారు. ఆర్వోబీ నిర్మాణం కోసం ప్రధాన రహదారిని మూసివేయడం వల్ల అయిజ – మల్దకల్ వైపు వెళ్లే వాహనాలన్నీ సర్వీసు రోడ్డు మీదుగా ప్రయాణించాల్సి రావడంతో ఏడాది తిరిగేసరికి తాత్కాలిక రోడ్లు గుంతలమయమయ్యాయి. వర్షాకాలంలో గుంత ల్లో ఆగే నీటితో రోడ్డంతా జలమయం అవుతోంది. అలాగే వేసవిలో దుమ్ము, ధూళి నిండిపోవడంతో ఈ మార్గంలో ఉన్న దుకాణాలన్నీ వ్యాపారాలు సాగక మూతపడిపో యాయి. అడపాదడపా తాత్కా లిక మరమ్మతులు చేయ డం తప్ప ఆర్వోబీకి ఇరువైపులా ఉండే సర్వీసు రోడ్డును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయలేదు. ఆర్వోబీ ఎడమ భాగంలో జిల్లా ఆస్పత్రి నుంచి అండర్ ట్రర్నింగ్ పాయింట్ వరకు అప్పట్లో జోరుగా సాగిన దుకాణాలు, రోడ్డు సమస్యతో మూతబడ్డాయి. దీంతో పాటు ఆ దుకాణాల వెనుక భాగంలో ఉన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం ఆగిపోయింది. రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడంతో ఆ ప్రాంతంలో ఉన్న కుటుంబాలు కాలనీని వీడి వెళ్లాయి. దీనికి తోడు రెండవ రైల్వేగేటు వైపు నుంచి ఈ కాలనీలోకి వచ్చే రోడ్డును సగం వరకే నిర్మించారు. దీంతో కాలనీలోకి వచ్చేందుకు సరైన దారి లేక విలువైన ప్లాట్లు ఖాళీగా ఉండిపోయాయి. లక్షల రూపాయలు ఖర్చుచేసినిర్మించుకునే ఇళ్లలోనూ ఉండేం దుకు ఎవరూ ఇష్టపడటం లేదు. మరోవైపు ఆర్వీబీకి కుడిభాగంలో సత్యసాయి కాలనీ నుంచి పరమాల భీమన్న పెట్రోలు బంకు వరకు రోడ్డులేక ఈ మార్గం లో ఉన్న అనేక దుకాణాలు మూతబడ్డాయి. ఆర్వీబో సర్వీసు రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీలు ఏర్పాటు చేయాల్సి ఉందన్న కారణంతో దాదాపు రేండేళ్ల పాటు పనులు నిలిచిపోయాయి. డ్రైనేజీల నిర్మాణం పూర్తయి ఏడాది దాటినా, రోడ్డు పనులు మాత్రం ప్రారంభం కాలేదు. ఆర్వోబీకి ఆనుకుని ఉన్న ప్రైవేటు బిల్డింగ్‌లో గడిచిన మూడేళ్లుగా తెలంగాణ ప్రభుత్వ బీసీ స్టడీ సర్కిల్ నిర్వహిస్తున్నారు. వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వందలాది మంది ఇక్కడ శిక్షణ పొందుతున్నారు. వీరంతా ప్రతీ రోజు ఇదే కాలనీ, ఇవే రోడ్లు మీదుగానే రావాల్సి ఉంటుంది. చిన్న వర్షం వచ్చినా, ఈ రోడ్డంతా బురదమయంగా మారుతుండటంతో శిక్షణ కేంద్రానికి వచ్చే వారు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, సర్వీసు రోడ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని కాలనీవాసులు, వాహనదారులు, వ్యాపారులు కోరుతున్నారు.

# రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలి



వనపర్తి : పట్టణలో జరుగుతున్న రోడ్ల విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. రోడ్ల విస్తరణ పనులను ఆయన మునిసిపల్ చైర్మన్ గట్టు యాదవ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఇప్పటికే దాదాపు 90 శాతం పనులు పూర్తి చేశారు. మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కర్నూల్ రోడ్, పాన్‌గల్ రోడ్, కొత్తకోట రోడ్‌లో మిగిలిన పనులను కూడా వారంలో పూర్తి చేయాలన్నారు. పట్టణంలోని రాజీవ్ చౌరస్తా నుంచి రామ టాకీస్ వరకు కేవలం నాలుగు ఇళ్లు తొలగించ కపోవడంతో పనులు ఆలస్యం అవుతున్నాయని, ఆ ఇళ్ల యజమానులతో స్వయంగా మాట్లాడి విస్తరణ పనులకు సహకరించాలని కోరినట్లు చైర్మన్ గట్టు యాదవ్ కలెక్టర్‌కు తెలిపారు. దీంతో వారు సాను కూలంగా స్పందించారని, విర్తరణ పనులకు అన్ని రాజకీయ పార్టీలు కూడా సహకరిస్తున్నాయని అన్నారు.

రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదాతలు అవుతారని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని పురస్క రించుకుని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రా రంభించారు.


## విత్తనపత్తి రైతులకు డబ్బు చెల్లించాలి

గద్వాల : విత్తనపత్తి సాగు చేసిన రైతులకు వెంటనే డబ్బు చెల్లించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి (ఎన్‌హెచ్‌పీఎస్) జిల్లా చైర్మన్ రంజిత్‌కుమార్ కంపెనీలు, ఆర్గనైజర్లను డిమాండ్ చేశారు. ఫెయిల్ అయిన విత్తనాలకు మళ్లీ నమూనాలు తీసుకోవాలన్నారు. పట్టణంలోని సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. 2022–23 సాగు సంవత్సరానికి సంబంధించి కంపెనీలు ఇప్పటికే డబ్బు చెల్లించాయని తెలి పారు. ఆ మొత్తాన్ని రైతులకు ఎందుకివ్వడం లేద ని ప్రశ్నించారు.

# ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర

గద్వాల : ప్రజాస్వామ్యంలో మీడియా ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తోందని, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య విలేకరులు వారధిగా పని చేస్తున్నారని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. వారి సమస్యల పరిష్కా రా నికి తన వంతు కృషి చేస్తామని చెప్పారు. పట్టణం లోని అక్షయ బంక్వెట్ హాల్‌లో నిర్వహిం చిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహా సభలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మెజిస్ట్రేట్, ఎగ్జిక్యూటివ్, జుడిషియల్ అనేవి మూడు స్తంభాలుగా ఉంటే, నాలుగవ స్తంభంగా మీడియా కీలకమైన పాత్ర పోషిస్తోందన్నారు. విలేఖరులకు ఇళ్ల స్థలాల కోసం వివిధ మండలాల నుంచి దరఖాస్తులు వచ్చాయని, వాటిని ఎమ్మెల్యేల సహకారంతో, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇస్తామని తెలిపారు. అంతకు ముందు టీయుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలో విలేకరులకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుడిపల్లి శ్రీనివాసులు, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు దత్తు, వన పర్తి జిల్లా అధ్యక్షుడు మధుగౌడ్, జోగులాంబ గ ద్వాల అధ్యక్షుడు ధరూర్ శ్యామ్, ప్రధాన కార్యదర్శి సిరాజు ద్దీన్, వార్త బ్యూరో కొండన్న, హరి కృష్ణ, మురళి, శ్రీనివాసులు, పురేందర్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మహాసభలో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా రవీందర్‌రెడ్డి (వెలుగు) ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణ (సాక్షి), నాగేశ్వర్‌రెడ్డి (ఆంధ్రజ్యోతి), వరప్రసాద్ (మున్సిఫ్ టీవీ) గోపాల కృష్ణ, కోశాధికారిగా చుక్కా సుదర్శన్ (మన తెలంగాణ),ఈసీ మెంబర్లుగామోనయ్య, రవి వెంకటేశ్వర్ శెట్టి, శ్రీనివాస్‌రెడ్డి,రవి, ఇలియాస్, సాధిక్, శేషులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారిని రాష్ట్ర నాయకులు అభినందించి సత్కరించారు.





# రోబోల కాలమిది.. ఉపాధి పాయె, భద్రత కరువాయె



గుజరాత్‌లోని స్టాట్యూ ఆఫ్ యూనిటీ పరిసరాల్ని శుభ్రపర్చే 150మంది కార్మికుల్ని టూరిజం ఎక్యులేటరీ అథారిటీ తొలగించింది. వారి స్థానంలో పని చేసేందుకు యంత్రాల్ని వినియోగించే ఓ సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చింది. గుజరాత్‌లోని సనంద్ పట్టణంలో గల ఫోర్డ్ మోటార్స్‌లో ఇటీవల 453 రోబోల్ని ప్రవేశపెట్టారు. దీంతో 2700 మందికి పైగా కార్మికులు తమ ఉద్యోగాల్ని కోల్పోయారు. ఈ కర్మాగారంలో 90శాతం పనుల్ని ఇప్పుడు రోబోలే నిర్వహిస్తున్నాయి. తాజాగా చెన్నైలోని హుందయ్ కార్ల పరిశ్రమ కూడా 400రోబోల్ని పనిలో పెట్టుకుంది. పుణలోని ఓక్స్ వేగన్ కూడా 120రోబోల్ని బరిలో దింపింది. దీంతో వేలాదిమంది కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. బృహన్ ముంబై కార్పొరేషన్ కూడా పారిశుద్ధ్య నిర్వహణలో యంత్రాల్ని ప్రవేశపెట్టింది. 1993నాటి పారిశుద్ధ్య చట్టాన్ని ఇందుకు ఆసరాగా చేసుకుంది. దేశంలోని అన్నిరంగాల్లో ఇప్పుడు యంత్రాలు ప్రవేశిస్తున్నాయి. దీంతో పనిలో వేగం, స్పష్టత పెరుగుతున్నాయి. అదే సమయంలో కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. భారత్‌లో ఇప్పటికీ 69శాతం మంది రోజువారి కార్మికులు, కూలీలుగానే జీవిస్తున్నారు. వీరికి వ్యవసాయరంగం అత్యధికంగా ఉపాధి అవకాశాల్ని కల్పిస్తోంది. ఆ తర్వాత భవన నిర్మాణరంగంలో ఎక్కువమందికి రోజువారి పని లభిస్తోంది. వీరే కాక అసంఘటిత రంగంలో 37కోట్ల మంది పని చేస్తున్నారు. వీరంతా ఉత్పాదకరంగంలోనే ఉన్నారు. వివిధ పరిశ్రమలు, సంస్థల్లో ఉపాధి పొందుతున్నారు. కాగా ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న యాంత్రీకరణ ప్రభావం ఇప్పుడు భారత్‌లో కూడా విస్తృతమైంది. ఇందుకు కొవిడ్–19 ప్రధాన హేతువుగా మారింది. కొవిడ్ అనంతరం తొలుత సామాజిక దూరాన్ని పాటించే నెపంతో యంత్రాల ప్రవేశం జరిగింది. అనంతరం పనిలో వేగం యాజమాన్యాన్ని యాంత్రీకరణ వైపు ఆకర్షించింది. మొత్తం ఉపాధి రంగాన్నే ఇప్పుడు ఆటోమేషన్ తీవ్రంగా దెబ్బతీసింది. భౌతికంగా పనిచేసే అవసరాన్ని రోజురోజుకు ఇది తగ్గిస్తోంది. ఇప్పటికే వ్యవసాయ రంగంలో నాట్ల నుంచి కోతలు, ఆరబోతల వరకు యంత్రాలొచ్చేసాయి. భవన నిర్మాణరంగంలో భారీ యంత్రాలతోపాటు చిన్న చిన్న పనులకు కూడా యంత్ర వినియోగం పెరిగింది. ఒకప్పుడు ఉద్యోగులు, కార్మికులు చేసేందుకు వీల్లేని పనులకు మాత్రమే యంత్రాల్ని వినియోగించే వారు. కాగా ఇప్పుడు రిటైల్ దుకాణాల నిర్వహణ నుంచి బిల్లుల వసూళ్ళ వరకు యంత్రాలు ప్రవేశిస్తున్నాయి. ఆఖరకు మనుషులకు జ్వరం ఉందో లేదో తనిఖీ చేసేందుకు యంత్రాల వినియోగం మొదలైంది. ఇక ఆస్పత్రులు, బహుళ అంతస్తుల కార్యాలయాలను శుభ్రం చేసేందుకు తగిన యంత్రాల్ని అందుబాటులోకి తెచ్చేశారు. అలాగే పలు రెస్టారెంట్లు కూడా సర్వర్స్ స్థానంలో యంత్రాల్ని వినియోగిస్తున్నాయి. వ్యవసాయ, నిర్మాణ, పారిశ్రామిక రంగాలతోపాటు ఇప్పుడు పాఠశాలల్లో పాఠాలు చెప్పేందుకు కూడా యంత్రాలు తయారౌతున్నాయి. ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించి ఉపాధ్యాయులు, వ్యాయామ శిక్షకులు, ఆర్థిక సలహాదార్లకు ప్రత్యామ్నాయంగా యంత్రాల తయారీ మొదలైంది. 2030నాటికి అమెరికాలో యంత్రాల కారణంగా 70శాతం మంది కార్మికులు ఉపాధి కోల్పోయే అవకాశాలున్నట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. కాగా భారత్‌లో కూడా కార్మికులు అంతే వేగంగా ఉపాధి కోల్పోయే ప్రమాదం కనిపిస్తోంది. పెట్టుబడిదార్లు, పరిశ్రమల అధిపతులు కార్మిక శక్తి కంటే యంత్రాలపై ఎక్కువగా ఆధారపడ్డానికి ప్రధాన కారణం కొవిడ్ అనంతరం పేద, మధ్యతరగతి వ్యక్తుల్లో తగ్గిన పనిసామర్థ్యం. కొవిడ్ ప్రత్యక్షంగా, పరోక్షంగా దేశంలోని 81శాతం మందిపై ప్రభావం చూపింది. కొవిడ్‌కి సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన గణాంకాలకంటే కొన్నిరెట్ల మంది కొవిడ్ బారిన పడ్డారు. ప్రాణాలతో భయపడ్డా వీరిలోని అవయవాలు నీరసించాయి. కొవిడ్ సమయంలో విధించిన లాక్‌డౌన్‌లు పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాల్ని తీవ్రంగా దిగజార్చాయి. భారత్‌లో జనసాంద్రత అత్యధికం. ఇక్కడ మెజార్టీ ప్రజలు అతితక్కువ విస్తీర్ణం కలిగిన గదుల్లోనే జీవిస్తారు. కొవిడ్ ప్రభావం వీరి రోగనిరోధక శక్తిని తీవ్రంగా దెబ్బతీసింది. పేదరికం, మానసిక, శారీరక, దుర్భలత్వాలపై మరింతగా దాడి చేసింది. భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తోంది. కానీ ఇప్పటికే ఈ దేశంలో ప్రతి పదివేల మందికి 7.8మంది వైద్యులు మాత్రమే అందుబాటులో ఉన్నారు. అలాగే పేలవమైన ఆరోగ్యవ్యవస్థను ఈ దేశం కలిగున్న విషయం కొవిడ్ రెండో తరంగ సమయంలో బట్టబయలైంది. కొవిడ్‌కు గురైన రోగులు కనీస వైద్యం పొందేందుకు కూడా కొన్ని రోజుల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేది. ఇది వారి దేహంలోని పలు అవయవాలు దెబ్బతినేందుకు దారితీసింది. కొవిడ్ సోకినా.. సోకకపోయినా దాదాపుగా కార్మికులంతా ఆ ప్రభావాన్ని ఎదుర్కోక తప్పలేదు. వీరిలో ఇప్పుడు గతంతో పోలిస్తే సగం కూడా పని చేసే సామర్థ్యం లేదు. దీన్ని ఆసరాగా చేసుకుని పారిశ్రామికవేత్తలు ముందుగానే ప్రత్యామ్నాయ అవకాశాల్ని విస్తరించుకున్నారు. ఇది దేశంలో కార్మికుల ఉపాధి భద్రతను తీవ్రంగా దెబ్బతీస్తోంది. ఒక్క కార్మికులే కాదు.. మహిళల్లో కూడా శారీరక ధారుడ్యం అనూహ్యంగా తగ్గింది. ఆహార కొరత, వ్యాయామం లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. గతేడాదితో పోలిస్తే మహిళల్లో శారీరక పటుత్వం 8నుంచి




10శాతం తగ్గింది. 1985తర్వాత దేశంలోని మహిళలకు బరువు పెరిగింది తప్ప శారీరక బలం పెరగలేదు. ఈ దశలో మూడేళ్ళ క్రితం దాడి చేసిన కొవిడ్ వీరిలో రోగనిరోధక శక్తిని తీవ్రంగా దెబ్బతీసింది. దీంతో మహిళల్లో అత్యధికులు వెన్నునొప్పి, మోకాళ్ళ నొప్పుల సమస్యలతో బాధపడుతున్నారు. ఇటీవల తెలంగాణ ఆర్‌టీసీ సంస్థ డ్రైవర్ల నియామకం కోసం ఇచ్చిన ప్రకటనకు పెద్దగా స్పందన రాలేదు. డ్రైవర్లకంటే శారీరక శ్రమ పెద్దగా లేని కండక్టర్ల ఉద్యోగాలకు అభ్యర్థులు పోటెత్తారు.

ఇందుక్కారణం డ్రైవర్ వంటి శారీరక శక్తి, సామర్థ్యాల్ని అధికంగా వినియోగించాల్సిన ఉద్యోగాలపై యువతలో కూడా ఆసక్తి సన్నగిల్లడమే. అలాగే లారీ డ్రైవర్ల ఉద్యోగాలకు కూడా ఎవరూ ముందుకు రావడంలేదు. ఆఖరకు దూరం ప్రయాణించే చిన్నకార్లపై డ్రైవర్‌గా వచ్చేందుకు కూడా భయపడుతున్నారు. గతంతో పోలిస్తే దేశంలో ప్రజల సగటు ఆయుర్దాయం పెరిగింది. 80ఏళ్ళకు పైబడి సునాయాసంగా జీవిస్తున్నారు. అయితే గతంలో 60ఏళ్ళ వ్యక్తి కూడా బలమైన పనులు చేయగలిగేవాడు. కానీ ఇప్పుడు 50ఏళ్ళ వ్యక్తులు కూడా శారీరక శ్రమకు ఓర్చలేక పోతున్నారు.

ఓ వైపు జనంలో శక్తి సన్నగిల్లుతోంది. ఇది వారి ఉపాధి అవకాశాల్ని దెబ్బతీస్తోంది. మరో వైపు ప్రభుత్వాలు యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నాయి. ఇప్పటికే పరిశ్రమల నుంచి రక్షణ ద ళ వ్యవస్థల వరకు యంత్రాలు చేరిపోయాయి. రాన్రాను భవిష్యత్‌లో ఇవే ఆధిపత్యం వహించే పరిస్థితి స్పష్టమౌతోంది. యంత్రాల్ని కూడా మనుష్యులే నియంత్రించాలి. అయితే సంబంధిత రంగంలో పరిజ్ఞానం కలిగిన వ్యక్తి ఒకే సారి కొన్నివందల యంత్రాల్ని నియంత్రించగలుగుతాడు. సాధారణ కార్మికులు, కూలీలు ఈ పనిని చేయలేరు. వైట్‌కాలర్ జాబ్‌లు పెరిగినా దేశంలో అత్యధికులు ఆధారపడుతున్న రంగాల్లో మాత్రం కార్మికులు మొత్తం ఉపాధిని కోల్పోయే, జీవనభద్రతకు దూరమయ్యే ప్రమాదం ఇప్పుడు నెలకొంది.

# భారీగా పెరిగన డాటా వినియోగం

దేశంలో 5జీ సర్వీస్‌లు ప్రారంభమైన తరువాత మొబైల్ డాటా వినియోగం భారీగా పెరుగుతున్నది. ప్రధానంగా రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ దేశవ్యాప్తంగా శరవేగంగా 5జీ నెట్‌వర్క్‌ను విస్తరిస్తున్నాయి. 2023 అక్టోబర్ నుంచి 2023 మార్చి వరకు రిలయన్స్ జియో మొబైల్ డాటా 4 శాతం, ఎయిర్‌టెల్ డాటా వినియోగం 2.7 శాతం పెరిగింది. ప్రధానంగా 5జీ మొబైల్ కనెక్షన్లు భారీగా పెరుగుతున్నందున డాటా వినియోగం 20 శాతం కంటే ఎక్కువగా పెరుగుతుందని టెలికం రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. దేశవ్యాప్తంగా 5జీ వాడకం ప్రస్తుతం ఉన్న 5 శాతం నుంచి ఈ సంవత్సరం చివరినాటికి 15 శాతానికి చేరుతుందని అంచనా. 4జీ యూజర్ల కంటే 5జీ యూజర్లు రెట్టింపు డాటాను వినియోగిస్తారని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఈ సంవత్సరం చివరి నాటికి మొబైల్ డేటా వినియోగం 20 శాతానికి పైగా పెరుగుతుందని జియో, ఎయిర్‌టెల్ అంచనా వేస్తున్నాయి. ఈ రెండు సంస్థలు ఈ సంవత్సరం చివరి నాటికి దేశవ్యాప్తంగా 5జీ సర్వీస్‌లు అందించాలని నిర్ణయించాయి. 5జీ వినియోగదారుల సంఖ్య కూడా మూడు రెట్లు పెరుగుతుందని ఈ కంపెనీలు భావిస్తున్నాయి. ఇప్పటికే 4జీ యూజర్ల కంటే 5జీ యూజర్లు 2.5 రేట్లు ఎక్కువ డాటాను వినియోగిస్తున్నారని నిపుణులు తెలిపారు. 2022 సెప్టెంబర్లో నెలవారి 22.2 జీబీగా ఉన్న డాటా వినియోగం, 2023 మార్చి నాటికి 4 శాతం పెరిగి 23.1 జీ బీగా ఉందని రిలయన్స్ జియో తెలిపింది. ఎయిర్ టెల్ కస్టమర్లు సెప్టెంబర్ 2022లో నెలకు 20.75 జీబీ డాటా వినియోగం, 2023 మార్చి నాటికి 21.3 జీబీకి పెరిగిందని కంపెనీ తెలిపింది. రిలయన్స్ జియో ఇప్పటి వరకు 3,630 పట్టణాలు,నగరాల్లో 5జీ సర్వీస్‌లను ప్రారంభించింది. ఎయిర్‌టెల్ 3,500 పట్టణాలు, నగరాల్లో ఈ సర్వీస్‌లను ప్రారంభించింది. 2023




సెప్టెంబర్ నాటికి అన్ని అర్బన్ ఏరియాల్లో 5జీ సేవలు అందిస్తామని రిలయన్స్ జియో ప్రకటించింది. ఎయిర్‌టెల్, జియో రెండు టెలికమ్ కంపెనీలు కూడా డిసెంబర్ 2023 నాటికి మొత్తం దేశవ్యాప్తంగా 5జీ సేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. రిలయన్స్ జియో 239 రూపాయలకు పైగా ఉన్న ప్లాన్స్ తీసుకున్న పోస్ట్ పెయిడ్, ప్రీ పెయిడ్ కస్టమర్లకు 5జీ సేవలు అందిస్తోంది. వేలంలో 5జీ స్పెక్ట్రమ్‌ను కొనుగోలు చేసిన వోడాఫోన్ ఐడియా మాత్రం ఇంత వరకు 5జీ సర్వీస్‌లను ప్రారంభించలేదు. భారీ నష్టాల్లో ఉన్న వీఐ నిధుల కొరతతో ఇంకా ఈ సర్వీస్‌లను ప్రారంభించలేకపోయింది. 5జీ మొబైల్ ఫోన్ల ధరలు చాలా ఎక్కువగా ఉన్నందున టెలికం కంపెనీలు ఆశిస్తున్న స్థాయిలో కనక్షన్లు పెరగడంలేదని ప్రముఖ విశ్లేషణ సంస్థ క్రిసిల్ స్పష్టం చేసింది. మరో రెండు సంవత్సరాలు అత్యధికులు 4జీనే వినియోగిస్తారని, 2025 మార్చి నాటికి దేశంలో మూడోవంతు మొబైల్ యూజర్లు 5జీని వినియోగించే అవకాశం ఉందని పేర్కొంది.

# దేశాన్ని ధ్వంసం చేస్తున్న నెగటివ్ థింకర్స్..!

ఆయుధం చేసే శబ్దం కన్నా, అక్షరం పేల్చే శబ్దమే ప్రపంచంలో ప్రకంపనలు సృష్టించగలదు. నాటికీ, నేటికీ ఏనాటికైనా అభ్యుదయం లేని అక్షరం, కలం పోరు చేయని కవి రాజ్యానికి బానిసలే! ప్రతి రోజు ప్రతి ఒక్కరి మెదడులో రెండు ఆలోచనలు పోట్లాడుతుంటాయి. ఒకటి పాజిటివ్ థింకింగ్, రెండు నెగటివ్ థింకింగ్. వాటిలో ఏది గెలుస్తుందో మీకు మీరే తేల్చుకోవచ్చు. మీరు దేనికి బలమైన ఊతమిచ్చి బలిష్టంగా ఉంచుకుంటారో అదే గెలుస్తుంది! అయితే, ప్రస్థుతం దేశం నెగటివ్ థింకర్స్‌తో విచ్చలవిడిగా పేట్రేగిపోతోంది. దానికి విరుగుడు పాజిటివ్ థాట్‌ను – పాజిటివ్ థింకర్స్‌ను బలిష్టంగా తయారు చేసుకోవడమే! మరో మార్గం లేదు. అబద్ధాలతో అధికారంలో కొనసాగాలనుకునే వారి ఆట కట్టించాలను కుంటే అది కేవలం ప్రజలకే సాధ్యం! వివేకవంతులైన ప్రజలే దేశాన్ని ముందుకు తీసుకుపోగలరు.

ప్రపంచ జ్ఞానమంతా భారతీయులదే అని చెప్పుకోకపోతే ఏమిటి నష్టం? అన్నీ మా వేదాల్లో ఉన్నాయని అనకపోతే ఎవరైనా ఏమైనా అంటారా? ఏమీ అనరంటే అనరు – పైగా ప్రపంచ దేశాలలో గౌరవం పెరుగుతుంది. అబద్ధాలతో ఎవరూ గౌరవ మర్యాదలు పొందలేరు. గత వందేండ్లలో భారతీయులు కనిపెట్టిన కొత్త వస్తువులెన్ని? వాటిమీద వచ్చిన పేటెంట్లు ఎన్ని? నోబెల్ సాధించిన భారతీయులెందరు? స్వదేశీ ఫార్ములాలతో తయారైన వస్తువుల్ని మనం నిత్యజీవితంలో ఎన్ని వాడుతున్నాం? ఆ లెక్కలన్నీ తీసిన తర్వాతే నోర్లు విప్పండి. అప్పటిదాకా అవాకులూ చవాకులూ మాట్లాడకుండా నోటికి విశ్రాంతినివ్వండి. సత్యాన్ని ఆవిష్కరించే క్రమంలో దానికి మద్దతు తెలిపేవారికన్నా, వ్యతిరేకించేవారే ఎక్కువగా ఉంటారు. కారణం ఏమిటంటే మన సంస్కృతుల పునాదులన్నీ సత్యం మీద ఆధారపడి లేవు. స్వర్గం, నరకం, పునర్జన్మ, దేవుడు, దయ్యం వంటి కల్పిత విశ్వాసాల మీద నిర్మించబడ్డాయి కాబట్టి! నెగటివ్ థింకర్స్ – వాదనలు ఎలా ఉంటాయో చూద్దాం. దేశంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ)ని ఎవరు ప్రారంభించారు? భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ. ఎప్పుడూ? 1956లో – ఆ ప్రారంభానికి పెట్టిన పెట్టుబడి ఎంత? ఐదుకోట్లు! ఇప్పుడు దాని విలువ 31లక్షల కోట్లు! గత సంవత్సరం (2021) ఎల్ఐసీ తన లాభంలో ప్రభుత్వానికి ఇచ్చిన వాటా 2611కోట్లు! మరి ఇంతటి గొప్ప సంస్థని, లాభాలు తెచ్చే సంస్థని అమ్మకానికి పెట్టిందెవరూ? మహారాజశ్రీశ్రీ చౌకీదార్ మోడీ సర్కార్! ఈ విషయాలన్నీ అలా ఉంచి, ఇంతకీ దేశాన్ని నాశనం చేసిందెవరో చెప్పండి! నెహ్రూ! నెహ్రూ!! నెహ్రూ!!! ఇదీ ప్రస్థుత నెగటివ్ థింకర్స్ వాదన! జవహర్‌లాల్ నెహ్రూ పేరు ఉచ్ఛరించడానికి కూడా అర్హతలేని వారు... ఆయన వల్లే దేశం ఎన్నో అనర్థాలకు గురైందని మాట్లాడుతున్నారు. దేశం నెగటివ్ థింకర్స్ చేతిలో చిక్కి విలవిలాడుతోంది.

ఇక్కడ ఒకే ఒక్కడైన సావర్కర్ గురించి కూడా చెప్పుకోవాలి. ఎందుకంటే ప్రస్థుత ఈ దేశభక్తులకు ఆదర్శపాయుడు ఆయనే కాబట్టి! బీజేపీ వారికి సావర్కర్ ఎందుకు మహనీయుడయ్యాడు. అంటే ఆయన్ని నాటి బ్రిటిష్ ప్రభుత్వం నెంబర్‌వన్ దేశద్రోహిగా ప్రకటించింది కాబట్టి! ఒక బ్రిటిష్ అధికారి హత్యకోసం తన సహచరుడికి తుపాకి ఇచ్చినందుకు లండన్‌లో వినాయక్ సావర్కర్‌ను అరెస్ట్ చేసి, ఇండియాకు తీసుకుని వస్తూ ఉంటే, ఆయన ఫ్రాన్స్ తీరం వద్ద తప్పించుకునేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు. ఇండియాలో విచారణ తర్వాత జీవిత ఖైదు విధించబడి అండమాన్‌లోని సెల్యులార్ జైలుకు పంపబడ్డాడు (1911). అక్కడ ఒక ఏడాది గడిపేసరికి జవసత్వాలు ఉడిగి, బ్రిటిష్ అధికారులకు క్షమాపత్రం సమర్పించాడు. తన తప్పును ఒప్పుకుంటూ, ఇక ముందు బ్రిటిష్ ప్రభుత్వానికి విధేయుడిగా ఉంటానని, తనను దయతో విడుదల చేస్తే – భారతీయ యువతీయువ కుల్ని భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనకుండా అడ్డుకుంటాననీ... వారిని తనలాగే బ్రిటిష్ భక్తులుగా మార్చుతాననీ విన్నవించుకున్నాడు. చివరకు రెండేండ్ల తర్వాత విడుదలై పూనె చేరుకున్నాడు. ఐదేండ్లపాటు ఏ రాజకీయ కార్యక్రమాలలో పాల్గొనకుండా, కేవలం బ్రిటిష్ అధికారికి వార్తలు మోస్తుండేవాడు. 1860–1940 వరకు ఎనభైవేల మంది స్వాతంత్ర్య పోరాట వీరులు అండమాన్ కాలాపాని సెల్యులార్ జైలుకి పంపబడ్డారు. అక్కడ వేలమందిని కాల్చి, ఉరివేసి, చిత్రహింసలు పెట్టి చంపేశారు. మరికొందరు అనారోగ్యంతో మరణించారు. కానీ, వీరందరిలో ఒకే ఒక్క 'మహాపురుషుడు' బ్రిటిషు వారి కాళ్ళు మొక్కి, క్షమాపణలు అడుక్కుని, ఆ జైలు నుంచి బయటపడ్డాడు. ఆ ఘనుడే 'వీర్' సావర్కర్! ఆయన అనుచరులే ఇప్పుడు దేశాన్ని పాలిస్తున్నా మనుకుని, అధోగతిపాలు చేస్తున్నవారు. వీరు చేస్తున్న దుష్ప్రచారాలకు హద్దూ అదుపూ లేకుండా పోతోంది! ప్రస్థుత దేశభక్తి పరిపాలకులు చేసే అబద్దపు ప్రచారాలు ఎలా ఉంటున్నాయో ఉదాహరణకు కొన్ని చూద్దాం!... "ఆక్సీజన్ అనే పదం నిజానికి ఆక్స్ (ఉశ) అనే ఇంగ్లీషు పదం నుండి వచ్చింది. ఉశ ంజుచీజూ%ూ%ఙజుణ అని మనం అంటుంటే – పాశ్చాత్యులు దాన్నే ఉశ్ంజుచీ అని ముద్దుగా పిలుస్తున్నారు. అసలైతే వారి కన్నా ముందుగా మనమే ఉశ నుండి ఉశ్ంజుచీ వచ్చిందని కనిపెట్టాం!" అని అన్నాడో కాషా యాయుడు. ఇందుకు విరుద్ధమైన భావజాలం గల యువకులు కొందరు, ప్రధాని మోడి పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు.. "అబద్దానికి వయసు ఉండదని ఎవరన్నారూ? చూడండి. ఈ రోజు దానికి 71ఏండ్లు" అని! పైగా ఆ రోజును 'రాష్ట్రీయ నిరుద్యోగ దినం'గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇతర దేశాల్లో పతంజలి ఉత్పత్తుల్ని నిషేధిస్తే, ఈ దేశంలో మాత్రం ప్రస్థుత ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. స్వయాన ఆ రామ్‌దేవ్ బాబానే ఏమని ప్రకటించాడో చూడండి.. ఈ దేశానికి చట్టాలు, రాజ్యాంగం ఉన్నాయని, వాటిమీద గౌరవంతో ఊరుకుంటున్నాం... లేదంటే... ఆ నినాదం చేయని వాళ్ళని ఎవరినీ వదిలిపెట్టే వాళ్ళం కాదు

# వ్యవసాయ ఎగుమతుల్లో తెలంగాణ టాప్-2.. మహారాష్ట్ర తర్వాత మనమే

ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత గడిచిన తొమ్మిదేళ్ళలో అన్ని రంగాల్లో తమదైన ముద్ర వేసుకున్న తెలంగాణ వ్యవసాయ ఆధారిత ఉత్పత్తుల ఎగుమతుల్లో టాప్–2గా నిలిచింది. వివిధ దేశాలకు ఉత్పత్తులను ఎగుమతి చేయడంలో మొదటి స్థానంలో మహారాష్ట్ర ఉండగా, రెండోస్థానం తెలంగాణ రాష్ట్రానికి దక్కింది. నాణ్యమైన, నమ్మకమైన ఉత్పాదకత, ఉత్పత్తుల తయారీ రంగంలోనూ ప్రపంచ దేశాలు గుర్తించే స్థాయికి ఎదిగింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం " వ్యవసాయ రంగం %--% ఉత్పత్తుల ఎగుమతులు" అనే అంశంపై నిర్వహించిన సర్వేలో ఈ విషయాలు వెలుగు చూశాయి. అలాగే ఒకప్పుడు పెద్దగా జలవనరులు లేని రాష్ట్రం.. ఇప్పుడు అత్యధిక సాగునీటి పథకాలతో వర్ధిల్లుతోంది. ఈ క్రమంలో విస్తీర్ణం, వనరుల వినియోగంలో గడిచిన రెండు, మూడేళ్ళ కాలంగా భారీగా పెరిగిన వ్యవసాయ ఉత్పత్తులతో తెలంగాణకు ప్రత్యేక స్థానం దక్కింది. తాజా లెక్కల ప్రకారం రాష్ట్రం నుంచి వ్యవసాయ ఎగుమతులు భారీగా పెరిగాయి. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల శాతం ఒక్కసారిగా 40శాతానికి పెరిగి, రూ.10వేల కోట్ల మార్కును దాటింది. ప్రభుత్వం కూడా రాష్ట్రంలో పంటల సాగు విస్తీర్ణం పురుగుదల కోసం చేసిన ప్రయత్నాలు, రైతులకిస్తున్న ప్రోత్సాహకాలు ఫలించాయి. ఒకప్పుడు చితికిన బతుకులతో అల్లాడిన రైతులను ఆర్థికంగా ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు పథకం నేడు దేశానికి ఆదర్శంగా నిలిచింది. రాష్ట్రంలో ఇంతలా సాగు పెరగడానికి రైతులు కూడా సాంకేతికత పద్ధతులను వినియోగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గణాంకాల ప్రకారం, వ్యవసాయ ఎగుమతుల్లో గణనీయమైన పెరుగుదలను చూపించిన రెండు రాష్ట్రాలు తెలంగాణ, మహారాష్ట్ర. కేవలం ఐదేళ్లలో ఊహించని ప్రగతిని సాధించాయి. అదే సమయంలో వ్యాపార లావాదేవీలు 2017–18 నుంచి 2021–22 వరకు తెలంగాణలో రూ.5,000 కోట్ల నుంచి రూ.10,000 కోట్లకు పెరిగాయి. వ్యవసాయ రంగంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాల సానుకూల సంకేతాల కోసం వ్యవసాయ ఎగుమతుల్లో 2020 నుంచి 2022 మధ్యకాలంలో దాదాపు 40శాతం పెరుగుదలను కేంద్ర ఆర్థిక గణాంకాల శాఖ గుర్తించింది. వ్యవసాయ ఎగుమతులు 2020–21లో రూ.6,337 కోట్లు ఉండగా, అవి 2021–22లో దాదాపు రూ.10వేల కోట్లకు పెరిగినట్లు ధృవీకరించింది. తెలంగాణ ఎగుమతుల్లో సుగంధ ద్రవ్యాలు, తృణధాన్యాలు, పత్తి, మాంసం తదితర వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు ఉన్నాయి. వినూత్న పద్ధతులు, సాంకేతికతను వేగంగా ఉపయోగించడం, కోల్డ్ స్టోరేజీ సౌకర్యాల కారణంగా తెలంగాణ నుండి ఎగుమతులు పెరిగినట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణకు తీరప్రాంతం లేకపోయినప్పటికీ, వ్యవసాయ రంగం గణనీయంగా వృద్ధి చెందడానికి, మెరుగైన మౌలిక సదుపాయాలు ఎంతగానో దోహదపడ్డాయని స్పష్టం చేస్తున్నారు. వ్యవసాయ ఆధారిత ఎగుమతుల్లో కేంద్ర గణాంకాల ప్రకారం, 2021–22లో పత్తి ఎగుమతులు మొత్తం రూ.3,055 కోట్లు కాగా, సుగంధ ద్రవ్యాలు, టీ, కాఫీలు రూ.1,936 కోట్లుగా ఉన్నాయి.



అలాగే తృణధాన్యాలు రూ.1,480 కోట్లు, మాంసం ఎగుమతులు రూ.268 కోట్లుగా ఉన్నాయి.తెలంగాణ రాష్ట్రం మొక్కజొన్న, బియ్యం, ద్రాక్ష, నిమ్మ, మామిడి, సోయాబీన్ ఉత్పత్తులను కూడా ఎగుమతి చేస్తోంది. దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో మొత్తం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహంలో తెలంగాణ వాటా ఎక్కువగా ఉందని గణాంకాల ప్రకారం తెలుస్తుంది. 2019–2021 మధ్యకాలంలో రాష్ట్రం రూ.3,000 కోట్ల విలువైన ఎఫ్‌డిఐని ఆకర్షించింది. ప్రస్తుతం రాష్ట్రం నూనె గింజల సాగు విస్తీర్ణాన్ని పెంచడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది, ఇది ఎగుమతి స్థావరాన్ని మరింత మెరుగుపరుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## సమగ్ర భూ సర్వే ఎన్నికల తర్వాతే

హైదరాబాద్, : భూ సమస్యలకు వచ్చే ఏడాదిలో సంపూర్ణంగా చెక్ పడనున్నది. సమగ్ర భూ సర్వే ఊసు ఇక వచ్చే ఏడా దిలోనే వెలుగులోకి రానున్నది. ఆ దిశగా సర్కార్ రెవెన్యూ శాఖకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కొత్త ఏడాదితో ఈ ప్రాజెక్టుకు మళ్లీ రెక్కలు రానున్నయి. 2021 జూన్ 11న ప్రారంభం కావాల్సిన సర్వే పనులు పలు కారణాలతో వాయిదా పడుతూ వచ్చాయి. ఈ ఏడాది ఎన్నికల ఏడాది కావడంతోపాటు, పథకాలపై ప్రభుత్వం దృష్టిపెట్టడంతో భూ సర్వేపై పెద్దగా ప్రాముఖ్యత కనిపించ డంలేదు. రికార్డు టూ రికార్డ్ పద్ధతిలో భూ రికార్డుల ప్రక్షా ళన చేపట్టడం, వాటి ఆధారంగానే ధరణి పోర్టల్‌లో డేటా మొత్తం నిక్షి ప్తం చేయడంతో అనేక వివాదాలు తెరపైకి వచ్చాయి. పలు రకాల సమ స్యలతో ప్రజల నిత్యం ఏదోఒక భూ సమస్యను ఎదుర్కొంటున్నారని గుర్తించిన సీసీఎల్ఏ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళుతోంది. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో ఉన్న భూమికి.రికార్డులలో ఉన్న భూమికి భారీ వ్యత్యాసాలు నెలకొన డం, ఇతర రకాల పొజిషన్ సమ స్యలు ఎదురవుతుండటం ప్రభుత్వ ప్రతిష్టను మసకబారుస్తోంది. రాష్ట్రంలో సమగ్ర భూ సర్వేకు సీఎం కేసీఆర్ 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలోనే హామీనిచ్చారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కొంత కార్యాచరణ చేపట్టారు.

# స్తంభించిన పనులు.. ఆందోళనలో సర్పంచులు

మహబూబ్‌నగర్: పెండింగ్ బిల్లులు కోట్లాది రూపాయలు పేరుకుపోవడంతో సర్పంచుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. పదవీకాలం గడువు దగ్గరికి వస్తుండడంతో, బిల్లులు క్లియరెన్స్ కాకపోతే తమ పరిస్థితి ఏంటనే ఆవేదన ఆందోళన వారిలో నెలకొంది. బిల్లుల కోసం గట్టిగా నిలదీద్దామంటే 90 శాతంపైగా అధికార పార్టీకి చెందినవారే కావడంతో కక్కలేక, మింగలేక అన్నట్లు పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. చిన్న పంచాయతీ మొదలుకొని పెద్ద పంచాయతీల వరకు రూ.10 లక్షల నుంచి రూ.కోటి వరకు బిల్లులు పెండింగ్ ఉన్నాయి. దాదాపు 15 నెలల నుంచి కేంద్ర ఆర్థిక సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు జమ కాకపోవడం, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన పనులకూ బిల్లులు రాకపోవడంతో గ్రామ పంచాయతీల్లో పనులు సాగని పరిస్థితి ఒకవైపు ఉండగా, మరోవైపు బిల్లుల కోసం సర్పంచులు అనివార్యంగా రోడ్డెక్కాల్సిన పరిస్థితి నెలకొంది. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో సుమారు రూ.300 కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఒత్తిడి పెరిగి ఆందోళనలు పెరగకమునుపే ప్రభుత్వం పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్త నిరసనలు, ఆందోళనలు తప్పవని సర్పంచులు హెచ్చరిస్తున్నారు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో 821 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. దాదాపు అన్ని పంచాయతీల్లో బిల్లులు పెండింగ్ ఉన్నాయి. సీసీ రోడ్లు, వైకుంఠధామాలు, మట్టి రోడ్లు, డ్రైనేజీల పనులకు సంబంధించిన బిల్లులు ఆరునెలల నుంచి ఏడాదిగా రావడం లేదు. ఎంబీ రికార్డులు సమర్పించిన వెంటనే బిల్లు మొత్తానికి చెక్కులు మంజూరవుతున్నా, ట్రెజరీల్లో నిధుల్లేక, పంచాయతీల ఖాతాల్లో జమకాకపోవడంతో సర్పంచులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న పంచాయతీలు మొదలుకొని పెద్ద పంచాయతీల వరకు కనిష్ఠంగా రూ.10 లక్షల నుంచి గరిష్ఠంగా రూ.కోటి వరకు బిల్లులు పెండింగ్ ఉండడంతో సర్పంచుల్లో సహనం నశించి, ఆందోళనబాట పడుతున్నారు. నారాయణపేట జిల్లాలో సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల భారీ నిరసనకు దిగడమే ఇందుకు నిదర్శనంగా చెప్పొచ్చు.

# బొబ్బిలి ప్రాంతంలో ఇష్టారాజ్యంగా తవ్వకాలు



బొబ్బిలి : బొబ్బిలి పట్టణ, మండల పరిధిలో మట్టి అక్రమ తవ్వకాలకు అంతులేకుండా పోయింది. చెరువులు, ప్రభుత్వ ఖాళీ స్థలాలు అనే తేడా లేకుండా పెద్దఎత్తున మట్టిని కొల్లగొడుతున్నారు. మాఫియాను తలపించేలా అక్రమాలు జరుగుతున్నా పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారన్న అపవాదును అధికారులు మూటగట్టుకుంటున్నారు. ఎక్కడా మట్టి తవ్వకాలకు అనుమతులు తీసుకున్న దాఖలాల్లేవు. రాత్రి వేళల్లో యథేచ్ఛగా మట్టి వ్యాపారం సాగుతోంది. అర్ధరాత్రి వేళ కోటి చెరువు ప్రాంతంలో అక్రమ తవ్వకాలపై ఇటీవల స్థానిక న్యాయవాది అధికారులకు ఫోన్‌లో ఫిర్యాదు చేసి అడ్డుకోగలిగారు. గ్రోత్‌సెంటర్‌ను ఆనుకొని ఉన్న స్వామివారి చెరువు, మెట్టవలస, పనుకువలస, ఎం.బూర్జివలస, రామన్నదొరవలస, గొల్లపల్లి, పాతబొబ్బిలి, అప్పయ్యపేట, రంగరాయపురం, గున్నతోటవలస తదితర ప్రాంతాల్లో మట్టి అక్రమ తవ్వకాలు అడ్డూ అదుపులేకుండా సాగుతున్నాయి. అందుకు సంబంధించిన ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. బొబ్బిలి– రామభద్రపురం ప్రాంతాల్లో వందలాది ఎకరాల్లో అనధికారిక లేఅవుట్లు వెలుస్తుండడంతో వాటి అభివృద్ధి కోసం మట్టి అక్రమ తవ్వకాలు పెచ్చుమీరాయి. ఈ వ్యాపారం మూడు పూలు.. ఆరుకాయలుగా సాగుతోంది. అయితే మట్టి కోసం చెరువుల్లో విచక్షణారహితంగా తవ్వేస్తున్నారు. వర్షాలు కురిసినప్పుడు ఆ గుంతలు నీటితో నిండిపోయి ప్రమాదాలకు కారణాలవుతున్నాయి. పశువుల కాపరులు, పశువులు ప్రమాదాలకు గురవుతున్నారు. స్థానిక గ్రోత్ సెంటర్ సమీపంలో ఏపీఐఐసీకి చెందిన ఖాళీ భూముల్లో కూడా మట్టి అక్రమార్కులు తడాఖా చూపిస్తున్నారు. టిడ్కో లేఅవుట్‌కు వెళ్లే దారిలో రామన్నదొరవలస గిరిజన భూముల్లో రాత్రి వేళల్లో యథేచ్ఛగా తవ్వకాలు చేపడుతున్నారు. దీనిపై ఏపీఐఐసీ అధికారులు సంబంధిత అధికారులకు, పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. నిఘా ఉన్న రోజుల్లో మట్టి తవ్వకాలకు విరామం ఇచ్చి, కొద్ది రోజులు పోయాక మళ్లీ తమ పనిని కానిస్తున్నారు. రంగరాయపురం గ్రామ సమీపంలో అక్రమ మట్టి తవ్వకాలపై ఇటీవల గనుల శాఖాధికారులు దాడులు చేసి రెండు వాహనాలను పట్టుకొని రూ.4,400 అపరాధ రుసుం విధించారు. లక్షల రూపాయల్లో మట్టి వ్యాపారం సాగించుకుంటున్న వారికి అడపా దడపా వేల రూపాయల్లో వేసే ఫైన్‌లు ఏమీ కాదని స్థానికులు పెదవివిరుస్తున్నారు.

# డెంగ్యూ, మలేరియాపై అప్రమత్తం



అరసవల్లి, : జిల్లాలో డెంగ్యూ, మలేరియాపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లఠ్కర్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 16న నిర్వహించనున్న జాతీయ డెంగ్యూ దినోత్సవం, వెక్టర్ ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణపై కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్, డీపీవో అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. కాలువల్లో మురుగు నిల్వ లేకుండా చూడాలని, మూడు వేల పాఠశాలలకు దోమతెరలు సరఫరా చేయాలని డీఎంహెచ్‌వోను ఆదేశించారు. రెసిడెన్షియల్, కేజీబీవీ, గిరిజన ఆశ్రమ పాఠశాలలకు సమీపంలో ఉన్న పీహెచ్‌సీల నుంచి దోమ తెరలు అందించాలని సూచించారు. మునిసిపాలిటీల్లో ఉన్న చిన్న సందులు, ఏరియాల్లో పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలని ఆదేశించారు. అన్ని ఆసుపత్రులకు ర్యాపిడ్ కిట్లు సరఫరా చేసినట్లు చెప్పారు. ఎవ రికైనా జ్వరం వస్తే సీరం తీయాలని, పాజిటివ్ వస్తే దగ్గరలో ఉన్న శ్రీకాకుళం జీజీహెచ్, టెక్కలి జిల్లా ఆసుపత్రికి పంపిస్తే ఎలీషా పరీక్ష చేసి డెంగ్యూ నిర్ధారణ చేస్తారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న డెంగ్యూ కేసులు పెరగకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రతీ శుక్రవారం గ్రామాల్లో డ్రైడే నిర్వహించాలని, పారిశుధ్యం లోపించిన ప్రాంతాలను గుర్తించాలని ఆదేశించారు. ఈ వివరాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని డీఎంవో, మునిసిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి మాట్లాడుతూ.. గ్రామాల్లో ముమ్మరంగా పారిశుధ్య పనులు నిర్వహించాలన్నారు. తాగునీటి వనరుల్లో క్లోరినేషన్ చేపట్టాలని సూచించారు. గంబూషియా చేపలను జూన్ నాటికి సరఫరా చేస్తామని మత్స్యశాఖ జేడీ శ్రీనివాసరావు చెప్పగా, ఆగస్టు మొదటి వారం నాటికి సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ జయదేవి, జడ్పీ సీఈవో ఆర్.వెంకటరామన్, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, బీసీ సంక్షేమశాఖ అధికారులు ఇ.అనూరాధ, గడ్డెమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ ప్రసాదరావు, అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ అనూరాధ, పరిశ్రమల శాఖ ఏడీ ఆర్‌వీ రమణారావు, యుపీహెచ్‌సీ వైద్యాధికారి జె.కృష్ణమోహన్, మలేరియా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా?



శ్రీకాకుళం:రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఉంటే సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏపీ అమరావతి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. ఉద్యోగుల సమస్యలపై చేపట్టిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా తొలి ప్రాంతీయ సదస్సును శ్రీకాకుళంలో నిర్వహించారు. అంబేద్కర్ ఆడిటోరియంలో అమరావతి జేఏసీ శ్రీకాకుళం జిల్లా చైర్మన్ కంచరాళ్ల శ్రీరాముల అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల ఉద్యోగులు హాజరయ్యారు. తొలుత శ్రీకాకుళం రెవెన్యూ భవన్ నుంచి ఉద్యోగులు భారీగా ర్యాలీ ఆడిటోరియానికి చేరుకున్నారు. వీరికి ట్రేడ్ యూనియన్‌లు ఏఐటీయూసీ, సీఐటీయూ రాష్ట్ర కమిటీలు సంపూర్ణ మద్ధతు ప్రకటించాయి. సదస్సులో ఉద్యోగులు, రిటైర్ ఉద్యోగులు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, పార్ట్ టైం ఇనస్ట్రక్టర్లు, కేజీబీవీ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు సమస్యలు వివరించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి. మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు.. ప్రభుత్వ వైఖరికి మాత్రమే. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం సాగిస్తాం. ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి. ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు శ్రీకాకుళం జిల్లాలో ప్రాంతీయ సదస్సుతో శ్రీకారం చుట్టాం. ఇప్పటికే ఒక్కో ఉద్యోగికి రూ. లక్ష నుంచి రూ. 4లక్షల వరకు ప్రభుత్వం బకాయి ఉంది. డీఏ, పీఆర్సీ ఎరియర్స్ విషయంలో ప్రభుత్వం కాకి లెక్కలు చెబుతూ కాలయాపన చేస్తోంది. 62 రోజులనుంచి ఉద్యమం చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోగా ఉద్యోగులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తోంది. గత ప్రభుత్వం ద్వారా సాధించుకున్న పదో పీఆర్సీ రాయితీలను కూడా ఈ ప్రభుత్వం నిలిపివేసింది. ఉద్యోగ సంఘాలను చర్చలకు పిలిచి చులకనగా చూడడం.. మాట్లాడడం ప్రభుత్వానికి పరిపాటి అయింది. ఏసీబీ దాడులంటూ.. పాత కేసులంటూ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు యత్నిస్తోంది. రాష్ట్రంలో ప్రతి ఉద్యోగికి ఏపీ అమరావతి జేఏసీ అండగా ఉంటుంది. ఎవరో దానం చేస్తేనే ఉద్యోగాలు రాలేదు.

ఎవరి భిక్ష కోసమో చూడాల్సిన పనిలేదు. ఉద్యోగ సంఘాల మధ్య చిచ్చుపెట్టేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. సెక్రటరియేట్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి కళ్లున్న కబోదిలా వ్యవహరిస్తున్నారు. నీకు ఇంతవరకు ఉద్యమం సంగతి తెలియదు. అరే బంటూ.. నీకు కళ్లు కనబడవా? ఏపీ జేఏసీ అమరావతిని విమర్శించే స్థాయి నీకు లేదు. ప్రభుత్వం కూడా ఆలోచించుకోవాలి. మా డబ్బులు మాకు ఇవ్వమని అడగాలంటే సిగ్గుపడుతున్నాం. ప్రభుత్వం కూడా సిగ్గుపడాల్సిందే.

# ఎర్రచందనం రవాణాను అడ్డుకున్న పోలీసులు



పీలేరు: జిల్లా పరిధిలో ఎర్రచందనం స్మగ్లింగ్‌ను ఉక్కుపాదంతో అణచివేస్తామని ఎస్పీ గంగాధర్ రావు తెలిపారు. శేషాచల అటవీ ప్రాంతం నుంచి తమిళనాడుకు జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను పీలేరు, కేవీపల్లె, కలకడ పోలీసులు సంయుక్తంగా అడ్డుకున్నారని ఆయన తెలిపారు. పోలీసులు జరిపిన సంయుక్త ఆపరేషన్ వివరాలనుఆయన పీలేరు అర్బన్ సీఐ కార్యాలయంలో తెలిపారు. ఆయన కథనం మేరకు కేవీపల్లె మండల శివారు ప్రాంతాల్లోని శేషాచల అటవీ ప్రాంతం నుంచి ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పీలేరు అర్బన్ సీఐ మోహన్‌రెడ్డి, కలకడ సీఐ నాగేంద్ర, పీలేరు ఎస్ఐ నరసింహుడు, కేవీపల్లె ఎస్ఐ లోకేశ్‌లు పీలేరు మండలం పొంతలచెరువు క్రాస్ వద్ద సోమవారం ఉదయం 6.30 గంటల ప్రాంతంలో కాపుకాచారన్నారు. ఆ సమయంలో కేవీపల్లె వైపు నుంచి వచ్చిన ఒక రెనాల్ట్ డస్టర్ కారు (ఏపీ26 ఏఎక్స్ 4509), ఒక మారుతీ సుజుకీ విటారా బ్రెజ్జా కారు (టీఎన్49 బీడబ్ల్యూ 7138)ను ఆపగా అందులో ఉన్న వారు పోలీసులను చూసి పారిపోయారన్నారు. వారిని వెంబడించిన పోలీసులు తమిళనాడు రాష్ట్రం వెల్లూరు జిల్లా కీలకొత్తూరుకు చెందిన శరవణన్ అన్నామలై (33), తిరువణ్ణామలై జిల్లా నమియంపట్టుకు చెందిన శివకుమార్ పొన్నుస్వామి (27), దశరథన్ (26)లను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం రెనాల్ట్ డస్టర్ కారులో 381 కిలోల బరువున్న 13 ఎర్రచందనం దుంగలను కనుగొన్నారు. పారిపోయిన వారి కోసం గాలింపు చర్యలు ప్రారంభించి స్వాధీనం చేసుకున్న కార్లు, ఎర్రచందనం దుంగలను పీలేరు అర్బన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. స్వాధీనం చేసుకున్న దుంగల విలువ రూ.9.50 లక్షలు ఉంటుందని ఎస్పీ వివరించారు. ఎర్రచందనం అక్రమ రవాణాకు అడ్డుకోవడమే కాకుండా నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను ఆయన అభినందిండమే కాకుండా వారికి రివార్డులు కూడా ఇస్తామని ప్రకటించారు. తమ దాడిలో పట్టుబడిన శరవణన్ అన్నామలై, తన స్నేహితుడైన రాజ్‌కుమార్‌తో కలిసి వేలూరులోని రమేశ్ అనే స్మగ్లర్ కోసం కారు డ్రైవర్లుగా పనిచేస్తున్నారన్నారు. ఏలుమలై, గోవిందరాజు సాయంతో నమియంపట్టు ప్రాంతంలోని కూలీలను పోగు చేసుకుని శేషాచలం అడవులకు తరలిస్తున్నారని తమ విచారణలో తేలిందన్నారు. శేషాచలం అటవీ ప్రాంతంలోని ఎర్రచందనం చెట్లను నరికి దుంగలుగా తయారు చేసి కేజీ రూ.2500 చొప్పున కేవీపల్లె, పీలేరు, కలికిరి, మదనపల్లె మీదుగా రమేశ్‌కు చేరవేస్తున్నట్లు తెలిసిందన్నారు. తమ దాడిలో పట్టుబడిన వారితో పాటు స్మగ్లింగ్‌లో భాగస్వామ్యం ఉన్న వారందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నామని, తమిళ స్మగ్లర్లు అన్నమయ్య జిల్లా వైపు చూసేందుకు కూడా భయపడేలా పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ రాజ్‌కమల్, రాయచోటి డీఎస్పీ సయ్యద్ మహబూబ్‌బాషా, సీఐలు మోహన్ రెడ్డి, నాగేంద్ర, ఎస్ఐలు నరసింహుడు, లోకేశ్, తదితరులు పాల్గొన్నారు.

# నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేత

కురబలకోట : పేదలు తమ బతుకుదెరువు కోసం నిర్మించుకున్న ఇళ్లను అధికారులు నిర్దాక్షిణ్యంగా కూల్చివేసిన సంఘటన సోమవారం మండలంలో జరిగింది. దీంతో ముదివేడు క్రాస్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. దీనికి సంబంధించి బాధితుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని ముదివేడు క్రాస్ వద్ద సర్వే నెంబరు 262–2లో పేదలు ఇళ్లను నిర్మించుకున్నారు. దాదాపుగా 20 ఏళ్ల క్రితం నిర్మించుకుని అక్కడే జీవనం సాగిస్తున్నారు. వారిలో కొంతమంది కూలి పనులు మరికొంత మంది చిన్న దుకాణాలను నిర్వహిస్తున్నారు. అయితే ఉన్న ఫలంగా రెవెన్యూ అధికారులు వచ్చి రోడ్డుకు ఇరువైపులా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ ఇళ్లను ఎక్స్‌కవేటర్ సాయంతో కూల్చేశారు. దీంతో అధికారులు, బాధితుల మధ్య తీవ్ర వాగ్వివాదాలు చోటు చేసుకున్నాయి. బాధితులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కట్టడాలను కూల్చేశారు. ఎన్నోచోట్ల ఆక్రమణలు ఉన్నా వాటిని పట్టించుకోకుండా కేవలం ఇక్కడ మాత్రమే అక్రమణల పేరుతో కూల్చడం ఉద్దేశ్యపూర్వకంగానే చేశారని, కొంతమంది రెవెన్యూ అధికారులు తమను డబ్బులు అడిగారని ఇవ్వనందుకు ఇలా చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. కూల్చివేతలు రెవెన్యూ, పోలీసుల ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు 92 చిన్న దుకాణాలు, ఇళ్లను కూల్చివేశారు. రేకులతో నిర్మించుకున్న దుకాణాలను తామే తొలగిస్తామని కేవలం 2 గంటలు సమయం ఇవ్వాలని అధికారులను ప్రాధేయపడినా ఏమాత్రం కనికరించకుండా యంత్రాల సాయంతో ధ్వంసం చేశారని బాధితులు వాపోయారు. అయితే కొంత మంది కూల్చడాలను అడ్డుకోవడానికి ప్రయత్నించగా వారిపై పోలీసులు లాఠీఛార్జ్ చేసి తరిమికొట్టడంతో ఎవ్వరూ ముందుకు వచ్చే సాహసం చేయలేదు. అంతేకాకుండా కూల్చడాలను వ్యతిరేకిస్తూ ఎదురు ప్రశ్నించిన వారిని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. దీనికి సంబంధించి కొంతమంది సెల్‌ఫోన్‌లలో చిత్రీకరిస్తుండగా వారి నుంచి లాక్కుని భయాందోళనలకు గురి చేశారని బాధితులు తెలిపారు. నేను ఇక్కడ 20 ఏళ్లుగా కాపురం ఉంటున్నాను. చిన్న దుకాణాన్ని నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్నాను. ఇదే నాకు జీవనాధారం. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే ఇళ్లను కూల్చడానికి రావడంతో ఏమి చేయాలో తెలియలేదు. నాకు 2 గంటలు సమయం ఇస్తే ఖాళీ చేస్తానని అధికారుల కాళ్లు పట్టుకుని ప్రాధేయపడినా కనికరించలేదు. కనీసం ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే ఇళ్లను కూల్చడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కాలేదు. కూలి పనులు చేసుకుని నిర్మించుకున్న ఇళ్లను కూల్చేస్తే మేము అధికారులు, పోలీసులు కనీసం మాట మాత్రం కూడా చెప్పకుండా ఇళ్లను కూల్చడం దారుణం. రోడ్డు విస్తరణ పనులు పూర్తయి కాలువలు కూడా నిర్మించారు. ఆ కాలువలకు దూరంగా మేము చిన్న దుకాణాలు, ఇళ్లను నిర్మించుకున్నాం. ఆక్రమణల పేరుతో తొలగించడంతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఉద్దేశ్య పూర్వకంగానే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడ్డారు. అడ్డువచ్చిన వారిని అరెస్ట్ చేసి నిర్బంధించడం తగదు. అ?ధికార నేతల ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు పేదలకు తీవ్ర అన్యాయం చేసి నష్టం కలిగించారు. దీని వలన ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ఏమీ లేదు.



# జల్ జీవన్ మిషన్‌కు బ్రేక్!



ఉమ్మడి కృష్ణా జిల్లాల్లో జల్‌జీవన్‌మిషన్ (జేజేఎం) పనులు ఎక్కడివక్కడ ఆగిపోయాయి. మొదటి దశలో పనులు పురోగతిలో ఉన్నా.. బిల్లులు రాకపోవటంతో తుది దశలో పనులు నిలిచిపోయాయి. మొదటి దశ అనుభవంతో రెండో దశలో పెద్దగా కాంట్రాక్టర్లు పనులు చేపట్టలేదు. ఆర్‌డబ్ల్యూఎస్ పనులు చేస్తే బిల్లులు రావన్న ఉద్దేశ్యంలో కాంట్రాక్టర్లు ఉన్నారు. దీంతో పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావటం లేదు. దీంతో రెండు జిల్లాల్లో ఫేజ్–1, ఫేజ్–2లలో పనులు నిలిచిపోయాయి. రెండు జిల్లాల పరిధిలో జలవనరుల సమీకరణ, డిస్ట్రిబ్యూషన్ పైప్‌లైన్ నెట్ వర్కింగ్ పనులు, కుళాయి కనెక్షన్లు వంటి పనులు నిలిచిపోయాయి. వాస్తవానికి ఈ పనులు గత నాలుగు నెలలుగా ఆగిపోతూ వస్తున్నాయి. ప్రస్తుత నెలకు దాదాపుగా అన్ని పనులు నిలిచిపోయాయి. దీంతో ఈ వేసవిలో రెండు జిల్లాలో ప్రజలు తీవ్ర మంచినీటి ఎద్దడిని ఎదుర్కొన్నారు. ఇటీవల కురిసిన వర్షాలు, ప్రస్తుతం ముంచుకొస్తున్న తుపాను ప్రమాదం కారణంగా తలసరి నీటి వినియోగం తగ్గింది. మళ్లీ ఎండలు వచ్చినా... రోహిణి కార్తె వచ్చేలోగా తీవ్రమైన ఎండల కారణంగా తలసరి నీటి వినియోగం అమాంతం పెరిగి నీటి కష్టాలు తెరపైకి వస్తాయి. రెండు జిల్లాల యంత్రాంగాలు తమ అవసరాలకు తగినట్టుగా కేంద్ర ప్రాయోజిత పథకం జేజేఎంలో భాగంగా డీపీఆర్‌లను సమర్పించాయి. ఈ డీపీఆర్‌ల ప్రకారం రెండు జిల్లాలకు కలిపి రూ. 200 కోట్ల లోబడి బడ్జెట్ అనుమతులు వచ్చాయి. మొదటి దశలో సగం పనులకు టెండర్లు పిలిచారు. మిగిలిన సగం పనులకు రెండో దశలో టెండర్లు పిలిచారు. ఈ పనులకు సంబంధించి చూస్తే రాష్ట్ర ప్రభుత్వం తన వంతుగా సగం మేర మ్యాచింగ్ గ్రాంట్ వేస్తే కేంద్ర నిధులు మంజూరౌతాయి. రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ వేయకపోవటంతో కేంద్రం నుంచి మలిదశ నిధులు ఆగిపోయాయి. ఇటీవలే నాబార్డు నుంచి రాష్ట్ర వాటా కోసం ప్రభుత్వం అప్పు తీసుకుంది. ఈ అప్పును రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంట్‌గా కాంట్రాక్టర్లకు చెల్లింపులు జరపాల్సి ఉండగా.. ప్రభుత్వం ఇతర సంక్షేమ పథకాలకు వినియోగించింది. దీంతో కాంట్రాక్టర్లకు చెల్లింపులు ఆగిపోయాయి. కిందటి మార్చి నెలాఖరుకు డబ్బులు వస్తాయని భావించిన కాంట్రాక్టర్లు ఉసూరుమన్నారు. దీంతో చేపట్టాల్సిన పనులు కూడా ఆపేశారు. కాంట్రాక్టర్లు కొంత తమ దగ్గర ఉన్న డబ్బులు ఖర్చు పెట్టి పనులు చేశారు. పనులు పెద్ద ఎత్తున వచ్చాయన్న కారణంతో ఇంట్లో ఉన్న బంగారాన్ని బ్యాంకులలో తాకట్టు పెట్టి మరీ డబ్బులు తెచ్చి పనులు చేశారు. మరికొందరైతే ఏకంగా అప్పులు తీసుకు వచ్చి పనులు చేపట్టారు. తీరా చూస్తే.. డబ్బులు రాకపోయేసరికి కాంట్రాక్టర్లు ఆర్థిక ఇబ్బందులు చిక్కుకున్నారు. పలువురు చిన్న కాంట్రాక్టర్ల పరిస్తితి మరీ దారుణంగా తయారైంది. దాచుకున్న డబ్బునంతా పనుల కోసం ఖర్చు చేయటంతో.. కుటుంబ పోషణ కూడా కష్టమైంది. అప్పుల వాళ్ళ వేధింపులను కూడా పలువురు కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పనులు కొనసాగిస్తూ చేతులు కాల్చుకోవటం కంటే.. పనులు నిలుపుదల చేస్తే సంక్షోభాన్నించి కొంత వరకైనా బయట పడవచ్చునని కాంట్రాక్టర్లు భావించి ఆ మేరకు పనులు నిలుపుదల చేశారు. ఇటీవల తిరువూరు సబ్ డివిజన్ పరిధిలో 28 పనులకు టెండర్లు పిలిచారు. ఇందులో రెండు పనులకు తప్పితే మిగిలిన 26 పనులకు టెండర్లు రాలేదు. ఈ రెండు పనులు కూడా ప్రజా ప్రతినిధుల సిఫార్సుల మేరకు మాత్రమే టెండర్లు వేయటం జరిగింది. ఆర్‌డబ్ల్యూఎస్ పరిధిలో ఓఅండ్ఎం నిర్వహణకు సంబంధించి కూడా కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు జరగ లేదు. దాదాపుగా ఉమ్మడి కృష్ణాజిల్లాలో రూ. 13 కోట్ల మేర బకాయిలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఓఅండంఎం కాంట్రాక్టర్లకు డబ్బులు వచ్చినా ఉమ్మడి కృష్ణాజిల్లాలో మాత్రం రావటం లేదు. అదేమంటే సీఎఫ్ఎంఎస్‌లో టెక్నికల్ సమస్య అంటున్నారు. టెక్నికల్ సమస్య గత రెండు నెలలుగా పరిష్కారం కాకపోవటంపై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. రెండు నెలలుగా టెక్నికల్ సమస్యను కూడా ఎందుకు పరిష్కరించలేకపోతున్నారన్నది అంతు చిక్కటం లేదు. జగనన్న హౌసింగ్ కాలనీలలో మంచినీటి పైపులైన్ల పనులను జేజేఎం కింద చేపట్టడానికి ఇటీవల జిల్లా యంత్రాంగం నిర్ణయించిన నేపథ్యంలో, కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాలేదు. దీంతో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కాంట్రాక్టర్లతో సమావేశం పెడితే.. డబ్బులు రాకుండా పనులు చేయలేమని తెగేసి చెప్పారు. గ్రాంటు తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తానని పనులు చేపట్టమని కోరినా.. కాంట్రాక్టర్లు మాత్రం ససేమిరా అంటూ తమ ఇబ్బందులను ఏకరువు పెట్టారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**